The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

తూప్రుబజారు, హైదరాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥చందా రూ	౬-౦-౦
అర్ధ ,, ,,	౩-౦-౦
విడి ప్రతిక	౦-౧-౦

GOLKONDA PATRIKA

HYDERABAD, Dn. MONDAY 29-10-1934

103414

ప్రాతపత్రికకు వెల ప్రత్యేకము

సంపుటము ౯ } శా.శ.౧౮౫౬ శ్రీభావనామసం॥ ఆశ్వయుజ బ॥ ౮ సోమవారము ౨౯-౧౦-౧౯౩౪ { సంచిక ౪౭

విచిత్రవ్యక్తి

[ఆంధ్ర విద్యార్థిసంఘము హైదరాబాదు]

— — [భాస్కర్]

ఆమె కాలేజివిద్యార్థిని. పేరు శశిరేఖ. ఆమె తల్లిదండ్రు లచిన్నప్పుడే గతించిరి. ఏకాకిని. ఆమెకు ప్రత్యేకమైన బంధు వర్గంయేమీ లేకపోవడంవల్ల ఒక జమీందారియింట్లో ట్యూషను చెప్తూ హాస్టలుకు సన్నల్లో మెలగుతూ కాలం గడుపుతూ ఉంది. మంచిసౌందర్యవతి. సన్నగా పొడుగ్గా మనిషి చక్కగా కనుకుప్పగా వుంటుంది. ఆమె పెంగిన వాతావరణంలో ఆ వ్యక్తిత్వం అంతా నాశనం చేసింది. సౌందర్యతృష్ణ, కవితావేశం ఆమె లో కొంతవరకు మూర్తీభవించిన్నప్పటికి అతిశయవ్యక్తిత్వాన్ని ఆమె లో స్థాపించుకోలేకపోయ్యాయి. చిన్నప్పటినుంచీ తీవ్రమైన ఆ దుభూతులలో పెరగడంవల్ల ఆమెకు సహజమైన భావోదయ మంతా క్షీణించింది. ఇతరులమధ్యలో పెరగడంవల్ల ఆమె భావప్రపంచానికి వైశాల్యంచిక్కక ఆమె భావాలన్నీ కుదువ పడ్డాయి. అతిబాల్యంలో తండ్రితో కొంతకాలం గడుపడంవల్ల అతని అభిరుచులన్నీ ఆమెకు అలవడినాయి. ఆమె తండ్రి సుం చిజ్ఞానిగావడంవల్ల యెవరనవేరించగలిగినా మాట్లాడేవాడు కాదు. సర్వమానవసౌభ్రాతృత్వము, ప్రపంచ శాంతి, మానవ దౌష్టత్వం మొదలైన భావాలు బాగా మొదటినించీ ఆమెతలకె క్కించాడు. అవ్యాజమైనప్రేమ, మానవసేవ జాలి మొదలగు వున్నతఆదర్శాలన్నీ ఆమెలో మూర్తిభవింపచేశాడు. „మానవ జీవితాదర్శం మానవసేవ" అని ఆమెకుయెన్నోమార్లు బోధించేవా డు. ఆయన కాలంలో యీబోధలన్నీ సహామంత్రాలుగా పఠించి ఆమె జన్మాంతమూ వాటిని గౌరవించడం మొదలెట్టింది. జాలి ప్రేమ మొదలగు వున్నతాదర్శాలు ఆమెలో మూర్తీభవించి, దాంతో తృప్తిపడకుండా అవిఆమెప్రకృతిలో లీనమై, అనుభూ తి జరిగాలేకుండా అప్పుడప్పుడు బయటపడడం కూడా మొద లెట్టాయి.

౨

ఆ కాలేజీలో రామకృష్ణ అని ఒకవిద్యార్థి వుండేవాడు. చాలబీదవాడవటంవల్ల వారాలు చేసుకొని కాలంగడుపుతూ వుండేవాడు. అతని బీదతనం ఆమెలో ఒకవిధమైన జాలిపుట్టిం చింది: దాంతో ఆమెహృదయం అతనిపరిచయంకోసం త హతహలాడటం మొదలెట్టింది. నవీనపరిచయం గాఢమైనకొ ద్దీ ఆమెలో మరీనవీనభావాలు జనించాయి. కోరికలతో మరీ నవీనకోరికలు శశిహృదయంలో స్థానం ఏర్పరుస్తున్నాయి. ఈపరిచయంతో ఆమెహృదయం ఇంకేమిటో కోరుతుంది. శశికి రాత్రిళ్లు నిద్రపట్టేదికాదు. పరీక్షలు వాయువేగంగా రోజురోజు దగ్గరపడుతూవున్నకొద్దీ. శశిపరీక్షకోసం చదవడం మానేసింది. ఇప్పుడు ఆమెప్రపంచమంతా రాముడే. అతను ఆమెశూన్యహృదయంలో స్థిరమైనకాపరం ఏర్పరచుకు న్నాడు. అతనిస్థిరప్రపంచమని తనహృదయంలోంచి తుడిచివే యడం ఆమెకే చాలాఅసాధ్యమనితోచింది.

కాలంగడిచిపోతూవుంది. సంవత్సరపరీక్షలు సమాప్తమయినాయి. కొద్దిరోజులలోనే పరీక్షఫలితాలువచ్చాయి రాముడు బి. ఏ. పరీక్షలో నెగ్గాడు. వాంతోపాటు శశి వివాహంకూడా నిశ్చయమయిపోయింది. అదృష్టాన్ని యెవ రుతప్పగలరు? సెంట్రల్ ఫ్యాంసులో ఒకగుమాస్తాపోస్టు ఖాళీ అయిపోయింది. రాముడా ఉద్యోగమందంతోటే నలభైరూపా యిలవుద్యోగం లభించింది. కొన్నిరోజులకువాళ్ల వివాహంకూడా అయిపోయింది.

రోజులుగడిచిపోతూవున్నాయి. వసంతఋతువు తన నూతనవికాసంతో ప్రపంచాన్నంతా ఆవరించింది. చెట్లుచామలన్నీ చిగురిస్తున్నాయి. కోకిల నిర్జనప్రదేశాలలో కూ అని కూస్తూవుంది. మల్లెపూలు అతివేగంగా గడిచిపోతూవున్నా యి. మొగ్గలు వికసిస్తూవున్నాయి. భూదేవంతా నూతనవికాసంతో శోభిస్తూవుంది. మరికొంత కాలం గడిచిపోతూవుంది. వృక్షాలనుండి పండుటాకులు పండుపారి రాలిపడు తూవున్నాయి. కాలంజరిగిపోతూవుంది.

శశిహృదయం మాత్రం ఏమీమార్పు చెందలేదు. రోజురోజుకు ఆమె ప్రేమ సముద్రతరంగాల వంటి కెరటాలమాదిరిగా వుప్పొంగుతూవుంది. ఆమెతనకాలమంతా భర్తతో గడుపుతూవుంది. ఎప్పుడూ తనభర్త ధ్యానంలోనే మునిగివుండేది. ఆమెకు భర్తతోపాటు మెప్పుపొందే దెవరూ లేదు. భర్తనుగురించి ఆలోచనలు చేస్తూ రోజులు గడుపుతూవుండేది.

ఒకనాటి సాయంత్రం బాగా చీకటిపడ్డతరువాత రాముడు ఇంటికి వచ్చాడు. ఆరాత్రి అతనికి జ్వరం వచ్చింది. రోజురోజుకు జ్వరం మరీ హెచ్చింది. శశి డాక్టరుకు కబురంపింది. డాక్టరు రోగిని పరీక్షించి „ఇది టైఫాయిడు" అని నిర్ధారణచేశాడు. ఒకరోజు గడచింది. జ్వరం తగ్గలేదు. రెండోరోజుకూడా సమాప్తమయింది. జ్వరం తగ్గలేదు. మూడవరోజు జ్వరం ఇంకా హెచ్చింది. జ్వరం హెచ్చినకొద్దీ శశి హృదయంలో ఆందోళన యెక్కువైంది. నాలుగోరోజు రాముడు దేహంచాలించాడు. శశిని అగాధమైన దుఃఖసాగరంలో ముంచి వెళ్లాడెక్కడికో? తన ప్రాణసమానమైన భార్యతోకూడా చెప్పకుండా.

౩

శశి ప్రేమైకజీవి. ఆమె ప్రేమనంతా ఒకచోటికి మరల్చేందుకు యేదైన ఒకవస్తువుండాలి. ఆమెప్రేమకు వ్యక్తిత్వంలేదు. దానికేదైనా ఒక ఆధారం కావాలి. అదియెవరిలోనైనా మూర్తీభవించాలి. అప్పుడే ఆమెకు శాంతిచేకూరాలి. ఆమెహృదయం శూన్యంగావుండలేదు. ఆమెతన అవ్యాజమైన ప్రేమని విశ్వమానవ ప్రపంచములో సాధనలేకుండా పెంచలేదు. అది ఒకవ్యక్తిగుండానే వృద్ధిపొందాలి, చివరకి మానవసేవలోకి దిగాలి.

శశి కొంతకాలం ఏకాంతంలో కాలం గడిపేందుకు ప్రయత్నంచేసింది. శూన్యంలోకి తదేకముగా చూస్తూవున్నకొద్దీ ఆమెదుఃఖం మరింతహెచ్చింది. తన పొంగిపొరలుతూవున్న దుఃఖాన్ని అణుచుకొని తన హృదయాన్ని పంపుంతట్టు మరల్చింది.

దీనికి పర్యవసానంగా ఆమెకి పక్కయింటి డాక్టరు పరిచయం లభించింది. అప్పుడప్పుడు అతనువచ్చి నోదార్చేవాడు ఆమెని. తీరిగ్గావున్నప్పుడల్లా అతను శశితో కాలంగడిపేవాడు. రోజులుగడచినకొద్దీ ఆమెదుఃఖం కొంతవరకు తగ్గింది. కొంతవరకు ఆమెకు శాంతికుదిరింది. ఇప్పుడు డాక్టరే ఆమెలోకము. ప్రతివాళ్లతో అతన్నిగురించే మాట్లాడుతూవుండేది. వైద్య వృత్తినిగురించి దాని ఔన్నత్యాన్ని గురించి యితరులకు చిన్న చిన్న వుపన్యాసాలిస్తూ వుండేది.

ఒకసంవత్సరంగడిచింది. దురదృష్టవశాత్తు డాక్టరుకు యింకో వూరికి బదిలీ అయింది. వూరొకవైపువెళ్లిన డాక్టరును ఆమె మరచిపోవడం మానేసింది. క్రమక్రమంగా శశిజీవితం శూన్యంలోకి పరుగెత్తడం మొదలెట్టింది. మళ్లీ ఆమెకి జీవితంలో అభిరుచి తగ్గింది.

౪

ఆమెశూన్యహృదయం యింకో ప్రతిమను ఆరాధించేందుకు వెతుకుతూవుంది. యీమాటు ఆమెకు ఒక యెనిమిది సంవత్సరాలకుర్రాడు దొరికాడు. ఆమెతన ప్రేమనంతా వాడిపైనెరజల్లింది. శాశ్వతంగా చెప్పడానికి వీల్లేకుండా ఆకుర్రాడి ప్రతిమని ఆమెశూన్యహృదయంలో చిత్రించుకుంది. వాడిపాఠాల్లో వాడిఆటలలో ఆమెలీనమైంది. యిప్పుడు ఆమె వైద్యవృత్తిని గురించీ డాక్టరునిగురించీ యేమీమాట్లాడదు. ఇప్పుడు శశి సతీశ్ తో నూర్కులు, పాఠాలు, మాస్టర్ల ప్రవర్తన గురించే యెప్పుడూ మాట్లాడుతూవుంటుంది.

—

విఠోజినాయకుని వంశచరిత్రము

—

[కొండపాక కనకయ్య ఆ.వ.ము.మ హన్మకొండ]

—

నాందేడుజిల్లాలో ముధోలుతాలూకాలో కలదు. అందు కు భేరాతసనోక గ్రామముకలదు. ఆగ్రామము పూర్వము కుభేరా సంస్థానము నామముతో వ్యవహరింప బడుచుండెడిది. అందలి ఆలయరాజములు, శాసనములు, శిథిలములు, గడులు తెచ్చాని పూర్వచారిత్రిక ప్రసిద్ధిని చాటుచున్నవి ఆగ్రామము ముధోలునకు దక్షిణమున, దాదాపు ౨౦ మైళ్ళదూరము నవుండును. పురము చాల ప్రాచీనమైనది. పురములోనుండు మహాదేవాలయము యొక్కయు, విఠలేశ్వరాలయము యొక్కయు శిల్పము ఆకాలపు మహారాష్ట్రనాగరికతను, వారిఆచార సాంప్రదాయములను, విజ్ఞానసర్వస్వమును, సూచించుచున్నది. ఈఆలయ రాజములందలి స్తంభములు, వంపులు, న్యాగములు, అప్పటిమొక్క శక్తిసామర్థ్యములను చాటుచున్నవి నేటికి సుమారు ఆరువది సంవత్సరములకు, ముందువున్నరుద్ధరణముగా వింపబడినది. ఇందలి చిత్రలేఖనమునందు ప్రలబొటుసారి నిర్మింపబడెనును. ఆలయములో, నొకగవాక్షములోని గోడపై విఠోజినాయకుని వంశవృక్షమీయబడినది. వంశవృక్షమునకు సంబంధించిన చరిత్రాంశములు స్థానికచరిత్రముల వలనను వంశీకులనాయకుల చేతను గ్రహింపగలిగితిని.

కుభేరావంశ చరిత్రమునకు మూలపురుషుండు విఠోజినాయకుడు ఇతడు శివాజీకి సమకాలికుడని తెలియుచున్నది. విఠోజినాయకుడు స్వదేశాభిమానియై పొటుపడిన మహానుభావుడు ఇతడు శివాజీమహారాజుయొక్క సామంతులలో నొకడు విఠోజినాయకుడొకగొప్ప మహారాష్ట్ర వ్యక్తియనిన అతిశయోక్తి కాదు. శక్తిబలముచే శివాజీ మెప్పుపడసి, మిర్జాపురము, చెతా, చిన్నాపురము, మఫ్తి, పారడి, మొదలగు గ్రామములన్నిటిని కలుపుకొని, కుభేరాను ముఖ్యస్థానముగ జేసికొని; కొంతసైన్యమును సమకూర్చుకొని, శత్రుసామంతులను భీకరుడై యుండెను. ఇతడు పండితుల యెడమాకి నిగౌరవాదరములు ప్రశంసయములు శివమతాభిమాని; గొప్పకళాభిమాని, ఇట్టిమహానుభావుడు దాదాపు క్రీ.శ. ౧౭౫౦ వ ప్రాంతమున పరమపదము చెంది యుండవలయును. ఇతని మరణాంతరమున, భార్యఓబాయి మరియు పుత్రుడుచంపతిరావు సంస్థానమున కధిపతులైరి

ఒకాయిబాయియు కొంతకాలమువరకు సంస్థానపరిపాలనము చేయుచున్నది. చంపతిరావు చరిత్రము ఎక్కువ తెలియవచ్చుటలేదు. ఇతడుకూడ తండ్రిసంపాదించిన సంస్థానమును ఇక్కట్టులు మహారాష్ట్రస్వాతంత్ర్యమునకు పాటుపడెనని యూహింపవచ్చును. చంపతిరావునకిరువురు భార్యలు. ప్రథమభార్య తుల్జాబాయి; ద్వితీయభార్య బాలాబాయి. చంపతిరావు క్రీ.శ. ౧౭౮౦వ ప్రాంతమున చనిపోయినట్లు తోచుచున్నది. చంపతిరాయుని మరణానంతరమున పుత్రులలో పరస్పర ద్వేషము ప్రబలెను. ప్రథమభార్య తుల్జాబాయికి జనించిన పుత్రుడు దానాజి ద్వితీయభార్య బాలాబాయికి జనించినపుత్రుడు రెండవ విఠోజినాయకుడు దానాజి మరియు విఠోజిన ల్యాటు సలాబతుజంగునకు సమకాలికులై లోబడియుండిరని బోధపడుచున్నది. రెండవ విఠోజినాయకుడు సంతానహీనుడగుటచే త్రియంబకరావును పెంచుకొనియుండెను. కాబట్టి విఠోజినాయకుని మరణానంతరమున త్రియంబకరావు అధిపతియయ్యెను. విఠోజినాయకుడు గొప్పవీరుడని అతడు సంపాదించిన, కుభేరా, లొమనూర్, సిరాపెల్లి, రాజగాంవు మొదలగుగాగల గ్రామములే పేర్కొనుచున్నవి. ఇక తుల్జాబాయికి జనించిన పుత్రుడగు దానాజికిముగ్గురుభార్యలు. అందుప్రథమభార్య గజాబాయి, ద్వితీయభార్య సారూబాయి, తృతీయభార్య సక్కూబాయి. గజబాయి సంతానహీనురాలు. సారూబాయి కిరువురు పుత్రులు, లక్ష్మణరావు, మరియు సదాశివరావు. సక్కూబాయికి జనియించిన వారలలో చంపతిరావు జ్యేష్ఠపుత్రుడు, కనిష్ఠుడు త్రియంబకరావు. వీరలు నవాబు అఫజలుద్దౌలాకు సమకాలికులై లోబడియుండిరి అటుతరువాత పేర్కొనబడిన చంపతిరావునకు మరియు త్రియంబకరావునకు పరస్పరద్వేషములు ప్రబలి ౧౭౭౦ ఫసలిలో నొకయుద్ధము జరిగెను అటుతరువాత నిజాంప్రభుత్వము హింగోలినుండి కొంతసైన్యమంపి, చంపతిరావునకు సహాయమొసర్చెను, కాని యుద్ధకాలముననే త్రియంబకరావు మృతినొందెను, అంత చంపతిరావు సంస్థానములోని జాగీరునకన్నిటికి అధిపతియయ్యెను.

విరివంశవాభివృద్ధి చెందినకొలది వీరిరాజ్యము జాగీరుదారుల క్రిందికి లేక మక్తేదార్లక్రిందికి దిగెను. చంపతిరావునకు నలుగురు పుత్రులు అమృతరావు, కిషన్ రావు, శంకర రావు, వెంకట్రావు. జ్యేష్ఠపుత్రుడగు అమృతరావునకు ముగ్గురుకుమారులు, శ్రీరామపంత్, కిషన్ రావు, శంకరరావునకుజనియించినపుత్రుడు రాజేశ్వరరావు ఒకడే రాజేశ్వరరావున కిరువురు పుత్రులు బలవంతరావు, శంకరరావు సజీవులుగానున్నారు. శంకరరావునకు రాజేశ్వరరావను మరియొకపుత్రుడు కలడు. వెంకటరావున కిరువురు భార్యలు, లక్ష్మీబాయి,మరియు కాశీబాయికలరు.

ఇక పై పేర్కొనబడినవారు బాయికిజనియించిన పుత్రుడగు లక్ష్మణరావు పుత్రులు గోపాలరావు, గోవిందరావు, మాధవరావు, నారాయణరావు, బలవంతరావు. మాధవరావునకుజనియించిన వెంకట్రావు. ఇక లక్ష్మణరావు సోదరుడగు సదాశివరాయుని పుత్రులనుగూర్చి విచారింపవలసి యున్నది. వామాజినాథుడు జ్యేష్ఠపుత్రుడు దానాజినాథుడు కనిష్ఠుడు తృతీయుడు విశ్వనాథరావు.

ఈమహనీయుల ప్రశంసనీయమైన చరిత్రాంశము లేమియును లేవు. యుద్ధములో జనిపోయిన త్రియంబకరావు వంశవృక్షమును గూర్చి విచారింపవలసి యున్నది. త్రియంబకరావు జ్యేష్ఠపుత్రుడు యశ్వంతరావునకు ముగ్గురు త్రియంబకరావు, నీలకంఠరావు, గణేశరావు, పుత్రులు త్రియంబకరావునకు యశ్వంతరావు మున్నగువారు, యశ్వంతరావునకు విఠలరావుపై పేర్కొనబడిన తిర్మల ప్రముఖులు ఘు. వ. నాసిరుద్దౌలా, మరియు మ. ఘు. వ. మీరుమహబూబు అలీఖాను గారికి లోబడియుండెను. ప్రస్తుతము నిజాంప్రభుత సేవలోని యేండ్లబడిలోనున్నారు కొంత త్రియంబకరావు పుత్రుడగు యశ్వంతరావును గూర్చి పరీక్షించిన, ఇతడొక గొప్పపండితుడై పండితపోషకులను ఆదరించినట్లు తోచుచున్నది ఇతనిసంస్థానమున రావూజీశాస్త్రియను నొకగొప్ప సంస్కృత పండితుడుండు వాడట. ఇతడు జరాసుదేశమువాడు. నవాబు సలాబతుజంగు ప్రభువునకు సమకాలికుడు ఇతడు ఒకగొప్ప సంస్కృత వ్యాకరణమును రచించెనట. అందు ముఖ్యంగా సంస్కృతమంత్రవిభాగమును నొకగ్రంథమును, పంచమవేదముల కనువాదములనుకూడ వ్రాసెనని బోధపడుచున్నది. అట్టితరి హిందూదేశములోని గొప్పపండితులలో నితడును ప్రశంసనీయుడు.

జాబులు

తృతీయాంధ్ర మహాసభ

ఖమ్మములో ఫసలీ ౯, ౧౦, ౧౧ బహమను [illegible] తారీఖుల యందు జరుగునని ప్రకటింపబడినది. వీనిలో ౧౦, ౧౧ బహమను రెండును సెలవుదినములు. ౯ బహమను సెలవుదినము అసాధ్యుపయోగమునకు అనుకూలము గానుండగ [illegible] ౯ బహమను మాత్రము సెలవుదినము కాదు. కనుక మహాసభకు పోవదలచినవారందరును ౯ బహమను నాడు సెలవులేకుండ ముందుగా ఏర్పాటు జేసికొనుట ఉచితముగా నుండునని మా చింతమున్నాను. ఆంధ్రసోదరులు ఈ ముఖ్య విషయమును మరువకుందురుగాక.

(ఒక ఆంధ్రుడు)

పన్నులిచ్చువారి సంఘము

హైదరాబాదు నగరమున ఇప్పటినుండి పృథక్యమైన పురపాలక సంఘము ఏర్పడినది. ప్రజలవలన ఎన్నుకొనబడినవారి సంఖ్య ౧౬ మాత్రమే యైనను, మొత్తము ౩౬ సభ్యులలో ఎన్నుకొనబడిన సభాసదుల సంఖ్య అత్యల్పమేయైనప్పటికిని భావనమున యేర్పడిన దిక్కుకు పూర్ణముకంటె కొంతమెరుగైనదని ఆరంభమైనదనుటకు ఆక్షేపణ లేదు. క్రమముగా ప్రజానియుక్తుల నంబరు సంఖ్య కావచ్చును.

ఇంతకుపూర్వము మన నగరమున సఫాయీ పన్నులిచ్చు వారికి ఓటు అధికారము లేనందున తమకేదైన సఫాయి వ్యవహారములలో కావలసినను మాటాడుటకు అవకాశము లేదు. ఇట్టి [illegible] జరిగిన ఎన్నికల సందర్భమున [illegible] ఆయుత్నములు జరుగుచుండిన దినములలో మా పొరులకు తమ ఓటు హక్కు కలదని తెలియవచ్చినది.

కనుక పన్నులిచ్చువారు తమ పౌరత్వమును గురించిన సరియైన భావములను లిగించుకొనవలెను. తామిచ్చు పన్నులు క్రమముగా ఉపయోగింపబడుచున్నవా లేదా? తమ ప్రాంతపు ప్రతినిధిగా ఎన్నుకొనబడు సభ్యుడు తమ యవసరములను గుర్తించుచున్నాడా లేదా? యిట్టివి అను పురపాలక సంఘము నిర్వహణజేయుచున్నవా లేదా? ఇట్టి సంగతులను సమిష్టిగా తెలిసికొని అప్పుడప్పుడు జరుగవలసిన చర్యల జరుపుటకు అవసరము గనుక

ఇట్టిముఖ్యకర్తవ్యములను నిర్వహించుటకు పన్నులిచ్చు వారి సంఘమొకటి యుండుట అవసరము. కనుక నగరములోని మహాశయులు జాగ్రత్తపడి అట్టి సంఘమును స్థాపించుకొనుట బాగనని సూచించుచున్నాను.

ఒక పౌరుడు

శ్రీయుత శ్రీఖండేగారి లేఖ

బులెటిను పత్రికలో మరు ప్రకటించిన లేఖ యందు ఎన్నియో ప్రచారపాటములను, అక్రమచర్యలను ఎన్నికలలో జరిగినట్టు వివరింపబడియున్నది. అధికారులవిషయమై ఆక్షేపణలు చెప్పబడినప్పటికిని ఎన్నికల కాలమునవారు ఆక్షేపణలను వ్రాసుకొనలేదట. పోలింగు [illegible] వచ్చినట్టి వారికి వోటివ్వకుండ కేరారకేచ్చుటకై అధికారులు ప్రబోధించిరట. ఇట్టివి ఇంకెన్నియో జరిగినవని యుదహరింపబడినవి. అవాటివల్లనే దౌర్జన్యము ఆధ్వాన్నముగా నుండెనట.

కనుక ప్రభుత్వమువారు ఇట్టి లోపములగమనించి ఈ సారిజరిగిన ఎన్నికలనురద్దుచేయుట ఉచితమని ఎందరో వోటరులు అభిప్రాయపడుచున్నారు.

(హితైషి)

గోలకొండ కవుల సంచిక

(తెల్లాపల్లి రామచంద్రశాస్త్రిగారు, అభినవకాళిదాస, రాజాపురము)

శ్లో॥ నరత్వం దుర్లభం లోకే విద్యా తత్ర సుదుర్లభా
[illegible]
వ్యుత్పత్తి దుర్లభా తత్ర వివేకస్తత్ర దుర్లభః.

[illegible] చెప్పబడినట్లు లోకమున జంతువుగా నరత్వము లభించుట దుర్లభము. పూర్వపుణ్యమున నదియట్లోలభించినను విద్యలభించుట మిగుల దుర్లభము. (అవ [illegible] మొదలుగా గతజన్మమున నపారమయినవి ద్యానమును జేసియుండినగాని విద్యలభించదని యర్థము. ఒకవేళ భాగ్యవశమున విద్యలభించినను కవిత్వము లభించుటయసాధ్యము. భారతి కటాక్షపాదమునే నదియులభియించవలెను.

శ్లో॥ మనసి సదా మయ సమాధిని విస్ఫురణ మనేకధాభిధేయస్య
అక్లిష్టానిపదాని చవిభాన్తియస్యామసౌశక్తిః

అని రుద్రటోక్తలక్షణలక్షితమయిన శక్తిగలుగుట మిక్కిలి కష్టసాధ్యము. ఒకవేళ నది యులభించినను

శ్లో॥ ఛన్దోవ్యాకరణకలాలోకస్థితి పదపదార్థవిజ్ఞానాత్
యుక్తాయుక్తవిచారో వ్యుత్పత్తిరియం సమాసేన

అను లక్షణముగల వ్యుత్పత్తికగుట యంతకంటె కష్టము. కావున నీప్రపంచమున కవియై పుట్టుటయును కవితామార్గమున వ్యుత్పన్నుడగుటయు కవిలోకములో [illegible] కవి [illegible] కవిసృష్టియానవుల యొక్కమహావనిక [illegible] కవి [illegible] కావ్యప్రపంచమునకు [illegible] కవియగు [illegible] కవివాణి నిరంకుశము. అగుచునుదిన నయ్యెది యంతర్ధానమయ్యెడిదియు [illegible] కవియొక [illegible] మాటలో పెట్టిగ్గినసుహాకవి అన్న పురాణములో,

శ్లో॥ అపారే కావ్యసంసారే కవిరేవ ప్రజాపతిః
యథాస్మై రోచతే విశ్వం తథేదం పరివర్తతే
శృంగారీ చేత్కవిః కావ్యే జాతం రసమయం జగత్
స చేత్కవిర్వీతరాగో నీరసం వ్యక్తమేవ తత్

అని నుడివియున్నారు. ఇట్టి ముఖమునుండి యుత్పన్నమగు [illegible] వాక్యమే కావ్యమనబడుచున్నది. అట్టికావ్యపరిశీలనము సహృదయులకు గాని [illegible] అనిర్వచనీయమును [illegible] యొకానొక రసనూత్నానుభవము [illegible]

శ్లో॥ కావ్యశ్రీరసజా [illegible] పరతే అను [illegible] కావ్యారామసంఘాతము సహృదయులకు [illegible] సమయము [illegible] ప్రత్యక్షము [illegible]

మరియు భామహాలంకారశాస్త్రమున

శ్లో॥ నకళో న తద్వ్యాకరణం సయ్యో నాసౌ న సాకళా
జాయతే యన్న కావ్యాంగ మహో భారో మహాన్కవేః

అని వ్రాయబడియున్నది. (అనగా శబ్దము, అర్థము, న్యాయము, కళలు మున్నగునవి కావ్యాంగములని యును కవిత్వము [illegible] ప్రవేశము [illegible] యని తాత్పర్యము) కనుక కావ్యమునందు [illegible] కవికెక్కువభారము కలదు.

ఇట్టి లక్షణములు కల కవులుగాని కావ్యములుగాని మన నైజాము [illegible] విదేశస్థులు [illegible] కవింతకాక మన గోలకొండపత్రికాధిపతులు విమంచికావ్యము నారంభించక మునుపు [illegible] పత్రము మనరాజ్యమున కవులున్నారా, అనువిషయము విచారమార్గమున [illegible] వెదకినచో బదిమంది కవులుండరో [illegible] నుండెను. [illegible] కావ్యనైపుణ్యాలోకశాస్త్రాదిపాము గ్రియుండెను అని సిద్ధాంతించిరి. గోలకొండపత్రికాధిపతుల్ యుద్యమము ప్రారంభించిన [illegible] మన రాష్ట్రమున ౧౦౦ మంది కవులు [illegible] యున్నారని తెలియుచున్నది. వీరిలో ౩౦౦ మందియైన [illegible] గలిగియుండుట ఇంతవరకెటు మనరాజ్యమునకు [illegible] ఎంతెను స్వదేశపదేశస్థులవి చివరి

కొనియెంకను కొందరు ఆకవుల కావ్యరచనాశక్తివి దేశకవుల కావ్యరచనాశక్తితో సద్దృశలగుదురా? యని సంశయించుచున్నారు. మనకొనసంచికొవచ్చిక [illegible] ములను గోలకొండకవి కావ్యకీర్తనములతో [illegible] హించియు చిరకాలమున నేదేశమందైన [illegible] సంశయముతోలంగును. మనప్రకాశక [illegible] శక్తినైపుణ్యకావ్యాలో శాస్త్రాదిపారంగతులు సరసకావ్యరచనాధురంధరులును లౌకిక వ్యవహారకావ్యతత్పరులు [illegible] దేశాభిమాన భూపాలన్యాలులును [illegible] పలువురు బలువిధములయిన సంశయము [illegible] నిశ్చయము మకొనియె కవివారు వృత్తాంతముల [illegible] ప్రకటించుచుచున్నారు. [illegible] సంతృప్తులైనంత కవియుద్రితో [illegible] లుపతికృతులు పద్యములు [illegible] సంచికను ప్రకటింపనుద్యమించి యున్నారని విశ్వసించుచున్నాను.

ఇదిగాక మనప్రకాశకులు బహుగ్రంథరచయితలైన రాజ్యము [illegible] గౌరవము యుండేటిలేని [illegible] శేషులయిన ప్రాచీనకవి [illegible] వృత్తాంతప్రకటన ముచేసిరిగి [illegible] శ్లో॥ [illegible] [illegible] ఆను [illegible] సుకృతము [illegible] యున్నారు [illegible] నైజాము [illegible] మనకవి [illegible] తెలియకుండుటయు [illegible] మనరాజ్య [illegible] ఉపకారము [illegible]

శీర్వదించుదున్నా.

మహాశయులారా! మన మింతటితో విరమించక సంకల్పమునకొక దూరకావ్యదర్శనమును నానుముతోగాని వా నాంతరముతోగాని యొకసంచికను వెలువరించునట్లుగా [illegible] కావ్యప్రకాశకులకు [illegible] మనకవి తావిలాసములు ప్రకటించుటకై [illegible] [illegible] కాళ్ళ [illegible] వినియు [illegible] ప్రశంసించుచున్నాను. [illegible] కాధిపతుల యొ [illegible]

శ్లో॥ [illegible]
[illegible] కావ్యసౌందర్యదేశ [illegible]
[illegible]

రక్షించుగాత.

గోలకొండ కవులసంచిక

ఇంతవరకు క్రొత్తగా కవితలు పంపిన

కవులపేర్లు

౩౧౯	నంగునూరి సింగరాచార్యులు
౩౨౦	[illegible] వరదాచార్యులు
౩౨౧	జనంరావుపురం వేంకటాద్రినారాయణరావు
౩౨౨	గంగు [illegible] దాసు
౩౨౩	పకడెపాగంటి [illegible] శాస్త్రి
౩౨౪	తూము వరదరాజులు
౩౨౫	ముదివర్తి పట్టాభిరామారావు
౩౨౬	గుండా రాజలింగకవి
౩౨౭	పిడప్ప రాజయోగి
౩౨౮	ఓరుగంటి లక్ష్మీనారాయణశాస్త్రి
౩౨౯	హనుమద్దాసు
౩౩౦	విశ్వనాథం దీక్షితులు
౩౩౧	శ్రీ జా. రంగాచార్యులు
౩౩౨	[illegible] వెంకటాచార్యులు

జిల్లాల వార్తలు

జటప్రోలు దసరా వేడుకలు

జటప్రోలు సంస్థానరాజధానియగు కొల్లాపురమున శ్రీ శ్రీ మహారాణీ వేంకట రత్నమాంబమ్మయ్యగారు శ్రీసమార్థ రాజా జగన్నాథరావు బహద్దరువారి నెప్పటివలెనే మహానవమిరోజున తిక్కలింపు మూలపురుషుండెగు భేతాళునిపూజయును, రథగజాశ్వాయుధపూజయును విజయదశమిరోజున దర్బారు సమావేశము, ఆయా దినములయందు జఫర్ మైదానులో గుఱ్ఱపుపందెములు బాల్ క్రికెటు మొదలగు ఆటలు తదితరవినోద ప్రదర్శనంబులును జరపింపబడినవి ఈమహోత్సవములను, శ్రీమదనగోపాలస్వామి తిరునాళ్ళను జూచుటకై నిరుగుపొరుగు గ్రామములనుండియేగాక దూరదేశములనుండియు ప్రజలు గుంపులుగుంపులుగవచ్చిరి నవరాత్రులును మనోహరముగ, నేత్రానందముగ, గడచినవి ఈ దినములలోనే తద్యూర్వసంస్థాన విద్వత్కవులును, కవితా కళానిధులును హరిశ్చంద్రాదినాటకములు రచించి లోకఖ్యాతినార్జించిన పరత్నభరితశ్రేష్ఠులునగు బ్రహ్మశ్రీ ఒలిశెట్టి, లక్ష్మీకాంతకవిగారు కొల్లాపురమువచ్చిరి తెలుగుననున కవిత్వమును గురించియు, వాఙ్మయమును గురించియు రెండుదినములు గంభీరోపన్యాసములిచ్చి సభికులనందఱను నానందాబ్ధి నోలలాడించిరి తత్సందర్భమున శ్రీమహారాణీగారి సత్కృపాదృష్టిచే నానాటి కభివృద్ధికి వచ్చుచున్న స్త్రీబాలతా కవితాసంఘమువారు కవిశేఖరుల కవితానైపుణ్యమును, ధారణాపటిమయు మేధాసంపత్తియు, వాగ్మిత్వము నగ్గడించుచు పద్యములు చదివిరి శ్రీమహారాణీగారు కవిగారికి గొప్ప సన్మానమును జేసిరి.

ఇట్టి విద్వత్ప్రభులకు సమావేశమగునట్లు చేయుచు, కవితాలతాంగిని ప్రోత్సహించుచు అనాదినుండివచ్చుచున్న రాజులకును కవిరాజులకునుగల బాంధవ్యమును నిలుపుచు చిరకాలము పోషింపు శ్రీమహారాణీగారిని రక్షింపుచు చిరాయురారోగ్యైశ్వర్యములనిచ్చి రక్షింపుగాక.

అభినందన పద్యములు

ఉ. సౌంద్రయశోవిభూతి చెవిజల్లెను దిక్తటమందు మీవారిశ్చంద్ర,తారకంతుహాలదౌకొ సాక్ష్యము జెప్పవత్సచిత్రవిస్తంద్రకవిత్వధోరణికి, దానిని వేఱుగ జెప్పనేల? యాచంద్రదివాకరంబుగ ప్రశంసను గాంచుము సత్కవీశ్వరా!
ఉ. శ్రీరఘునందను వ్యాసునాకులచే నలరారుచుండి లోకోత్తరభావలంపదలకొప్ప వెలింగెను గ్రంథమందు నీయుత్కవిప్రకాండము వచించుచుబల్కను జెప్పనేల! బల్మెతనిమీహ్వా బ్రహ్మునలెక్షా ఫనదీయుకవిత్వమొప్పెడున్
సీ. అర్థగౌరవసంపదాశ్రుల నలరారు
లక్ష్మణకవివర్య వాక్కులొక్కట
భావగాంభీర్య ప్రభావంబుగనుపించు
శ్రీనాథుకవితాపచిత్రి మొక్కట
భక్తిభావోన్నత ప్రౌఢిచేదీపించు
పోతనామాత్యుని సూక్తి పుంజమొక్కట
పలుకుపలుకునకెల్ల లాలికించిరచియించు
ముక్కుతిమ్మనవర్యు వాక్కులొక్కట
గీ. విందుకళజిల్కు సుందరకాండమొక్కటె
బ్రానివాడవు కవులెల్ల భళియనగ
ప్రౌఢప్రబంధ మఱపించి బ్రాయుకవుల
నెల్ల నుల్లసిల్లెదవీవుకవీంద్రచంద్ర!
ఉ. బ్రావిలసత్కృత గ్రంథములు వాఙ్మయసేవను బ్రోచి మొఱ్ఱనిచేసినయట్టి కొన్నతి ప్రసిద్ధియశమ్మును నెవ్వు గాంచగాలేవ భవద్యశోంబరచెం పసుండె నిదెశనముల్జనిపము తెల్లరెం దదణిక్ష గమపంచగ లక్ష్మీకాంతుడా!
చా. పారాపార వివేకవార్గ్మి మిక్షా సాధించు మీవంటి సత్కావ్యప్రకాశ్వతుల దర్శనంబుకలుగంగా నందుకొల్లాపురశ్రీరత్నాంబికసత్కృపాకలనచే, సత్వం చనాకోర్కి. మాశ్రీరాజ్ఞమణి రామునాగు వెయుత శ్రీశాశ్వతైశ్వర్యముల్

కొల్లాపురం, ఇట్లు
౩౪-౧౦-౩౪ రామానుజరాయుడు బి ఏ

రామాయణ పురాణ కాలక్షేపము

(ఒక విలేఖరి)

రేమిడిచర్ల, భావసం॥ అశ్వయుజశు ౧౩ లు,

ఈగ్రామమున సుమారు పదిదినములనుంచి, శ్రీవెల్లల లక్ష్మీనారాయణశర్మగారిచే రామాయణ పురాణ కాలక్షేపము జరుపబడుచు, నేటితో సమాప్తి చేయబడినది ; సంతర్పణము జరిగినది.

ఇట్టిశుభకార్యమునకయిన వ్యయభారమును మాపురథసుడగు శ్రీరామిశెట్టి చంద్రయ్యగారు భరించెను.

గ్రామమునగలయితరభక్తులు వరికొండయ శ్రీకర్మగారిని యథాశక్తి సత్కరించిరి తత్సమయమున శ్రీరేమిడిచర్ల వేంకటకృష్ణారావుగారు కనుచేరదీయింపబడిన ప్రశంసాపద్యరత్నముల జదివిరి.

పురాణకార్యక్రమమంతయును శ్రీరామరాజుల్కమహానుభావుల దరిగారక్షయీమున జరిగినది.

పురపాలకసంఘసభలో గత ఎన్నికల విచారణ

కొన్ని హల్కాల ఎన్నికలఫలితము

౨౫ఆబాను ౧౩౪౮ఫ నాడుఉదయము ౧౧గంటలవేళ సభపురపాలకమందిరమున సమావేశమగును మొత్తము విషయముల సంఖ్య ౨౫ వీనిలో ముఖ్యమైనవి [౧] గుల్షనె ఇక్బాల్ ఉన్నతపాఠశాలలో గ్రంధాలయ స్థాపనము ౨ పురపాలక సంఘముయొక్క వార్షిక నివేదిక ౧౩౪౭ ౩ హోటళ్లమీద పన్నువేయుట ౪ వినోదములపైన పన్నులు ౫ పురపాలక సంఘపు ఎన్నికల ఏర్పాటులనుగురించి రాజాబహద్దరు విశ్వేశ్వర నాథుగారి ప్రతిపాదన ౬ ఎన్నికలకొరకు తాత్కాలికముగా ఉద్యోగుల ఏర్పరచుట

* * * * *

హల్కా [జే] యొక్క వోట్లు ౧౫ ఆజూరునాడు పురపాలకసంఘమువారు లెక్క పెట్టిరి. శేథ వామననాయకుగారికి [౭౦౫] వోట్లువచ్చినవి నారాయణదాసువాకీముగారికి [౬౯౬] వచ్చినవి అయినను, ఈహల్కా వోటరులలో కొందరు ప్రభుత్వోద్యోగులు ఇతరహల్కాలలో అనాడుపనిచేయుచున్నందున వారి వోట్లువిడిగా నుంచబడినవి అవిచేర్చిన తరువాత భావి ఫలితము తేలదు.

హల్కా [దే] లో రామచంద్రనాయకుగారు వదలుకొనకారణమున అబ్దుల్ వాహదుసాహెబుగారే మెంబరుగా స్థిరపడిరి వీరికి ౭౭౫ వచ్చినవి వదలుకొనుసమయమువరకు రామచంద్రనాయకుగారికి వచ్చినవోట్లసంఖ్య [౪౫]

* * * * *

కొన్ని హల్కాల ఎన్నికల ఫలితములు ప్రకటింపబడినవి ఇదివరకు హల్కా (జీం) లో వామననాయకుగారును హల్కా (బే) లో అబ్దుల్ హమీదుగారును గెలిచినట్లు ప్రకటింపబడియుండెనుకదా తరువాత జరిగినప్రకటనలలో యీక్రిందివారిపేళ్లు గెలిచినట్లుగా చూపబడినవి.

హల్కా (అలీఫ్) మౌ అబుల్ హసన్ సయ్యదలీసాహెబ్
,, (దాల్) కృష్ణస్వామి ముదిరాజగారు
,, (హే) శ్రీపతిరావు పల్నిట్కరుగారు
,, (హీల్) మౌ అమనుల్లా సాహెబ్

పురపాలక సంఘసభ ౨౫ ఆజూరునాడు ౧౧ గం. జరుగగలదు.

బాలభటుల విన్యాసము

నిజాముకాలేజియందు ౨౦ ఆజూరునాడు ఈవిన్యాసము నవాబ్ సర్ అమీనుజంగుబహద్దరుగారి యాజమాన్యమున జరిగినది ఇది మ ఘ వ ప్రభువుగారి జన్మోత్సవ సందర్భమునకు సంబంధించినది

ద్రవ్యాపహారణ నేరము

బాజారాతుమహాల మాలో ద్రవ్యమును అపహరించినాడను నేరముపైన మురాదలిఅనునతడు పట్టుబడి, ఫౌజ్దారి బల్దాలో చాలానుతియినాడు ఇతనిపైని ఎన్నియో నేరములు ఆరోపింపబడినవి. ఇదివరకువీరికి రెండుసంవత్సరముల శిక్ష విధించబడినది ప్రస్తుతఅభియోగములో విచారణజరిగినది నేరస్థాపనమై ౧౫ ఆజూరునాడు ఫర్దిజారుం వినిపింపబడినది

ప్రభువుగారి ఫర్మాను

పర్భిఖాను ఖజానాను మొహతమిము పదవిపైన మ ఘ వ. ప్రభువుగారు మౌ మీరు యావరలిఖాన్ సాహెబ్ సాహెబ్జాదాగారిని ఫర్మానుద్వారా ఏర్పరచినారు

ప్రామిసరీ నోట్లను ముంతఖిలుచేయుట

ప్రామిసరీ నోట్లనుగురించిన ఖానూనులో చెప్పియున్నప్రకారము ఈవిషయమున నవాబ్ మొఈనుద్దౌలాగారికి అధికారము యియ్యబడినది.

జాలీ ఉత్తరము

పురపాలకసంఘపు అభ్యర్థియైన హిసాముద్దీను సాహెబ్ ఒకఉత్తరమున తాను అభ్యర్థిత్వము వదలుకొనుచున్నట్లు వ్రాసినట్లుగావచ్చినది. యీయుత్తరము జాలీదని తెలియుచున్నది అభ్యర్థిని దుర్బలపరచుటకై చేయబడిన పన్నుగడయిది!

నేరముచేయు జాతుల ఖానూను

౧౩౪౭ ఫసలిలో అంగీకరించబడిన ఈఖానూను కొన్నిమార్పులు చేయుటకుగాను సవరణాఖానూను [చిత్తు] శాసనసభలోనున్నది

జన్గాం టోల్‌టాక్సు ఆజ్ఞ

టైటాక్సు గతసంవత్సరము ఎడ్లబండి ౧కి ౨ అణాలు తీసుకొనవలెనని మహాకను సర్కారీనుండి నల్లగొండ అవ్వల్ తాలూక్దారుగారి పేరట ఆజ్ఞపంపించినారు క్రొత్త టాక్సువర్తకమును తారుమారుజేసెనుగాన యిటీమార్పు చేయబడినది

వ్యవసాయ ప్రదర్శనము

౨౧ ఆజూరునాడు ఉదయము ౯ నుండి సాయంత్రము ౫ గంటలవరకు వ్యవసాయశాఖ పక్షమున హిమాయతుసాగరులో ఈప్రదర్శనము జరుపబడినది నగరమునుండియు మేడిచల, అంబరుపేట కూకటపల్లి, ఇబరాహింపట్నము మొదలగు ప్రదేశములనుండి వ్యవసాయ వృత్తిగలవారు అనేకులు మోటరులారీలలో రప్పింపబడిరి చాలఅధికారులు వచ్చిరి ప్రదర్శనము వ్యవసాయకములగు పలువిషయములతో గూడినదైయుండెను

వ్యవసాయ సంబంధమగు పరిక్షలు, కీటకములు, వ్యవసాయపు పనిముట్లు, సీమనాగళ్లు మొదలయినవి నడిపింపబడి పంచదార పరిశ్రమసంబంధమగు అనేకపద్ధతుల చూపబడినవి పశువుల మేతను మితవ్యయముగా ఉపయోగించవలసిన పద్ధతులుచూపించిరి జొన్నలు, గోధుమలు మొదలగుపంటలలో గల విశేషములు, పద్ధతులు, ఫలవృక్షముల పెంపకము, గృహపక్షులను పెంచువిధానము గ్రుడ్లనుండి పిల్లలను మిషనుల ద్వారా తీయుపద్ధతులు ఇట్టివి ఎన్నియోయాంత్రికములు ప్రదర్శింపబడినవి వివిధవిషయములను చూపించుటకు వ్యవసాయశాఖయొక్క అధికారులు అచ్చట సిద్ధముగానుండిరి

లింగంపల్లి తిరునాళ్ల

౨౨ అజూరునాడు లింగంపల్లిమేలా యథాప్రకారము జరిగినది ప్రత్తికాయిడినుండి కొచిగూడెమువరకు సశకములు పెట్టబడినవి మ. ఘ వ ప్రభువుగారు దయచేసియుండిరి

అధికసంఖ్యాకుల అభిమానము గలవాడే నామినేటు చేయబడుట

శ్రీయుత అరిగె రామస్వామిగారిని హైదరాబాదు పురపాలకసంఘమునకు హరిజనుల ప్రతినిధిగా ప్రభుత్వమువారు ఏర్పరచినారు ఈసీటు కేవలము నామినేషనువలన ఏర్పడవలసినదేయైనను, హరిజనులు సుమారు నెలదినముల క్రిందట సమావేశముచేసిన మహాజనసభలో ఎక్కువవోట్లద్వారా కోరాబడిన శ్రీ రామస్వామిగారినే ప్రభుత్వమువారు అంగీకరించి నియమించుట చాల సంతోషావహమైన విషయము వీరికి ౯౩౦ ఓట్లు వచ్చియుండెను

వినోదముల పన్ను

మానగరములో వినోదములపైన పన్ను ఏర్పాటుచేయవలయుననియు, ఇంగ్లాండునందు యుద్దపన్నువలన ౬౦౦ లక్షల పౌండ్ల ఆదాయము ౧౯౩౯లో వచ్చినదనియు మనకును అట్టి ఆదాయము రావచ్చుననియు యొక్కరక్క పత్రిక (౨౩-౧-౪౮) వ్రాయుచున్నది

వైదికధర్మ ప్రకాశిక పాఠశాల

ఈపాఠశాల ఆయిదవ వార్షికోత్సవము ౨౧,౨౨ తారీఖులలో గోస్వామి మహేశ్వరగిరిగారి అధ్యక్షతతో జరిగినది గొప్పవారు చాలమందివచ్చిరి బాలబాలికల సంవాదములు హింది, సంస్కృతములో జరిగినది నివేదిక చదివిరి. బహుమానములిచ్చిరి అధ్యక్షులు నెలకు ౧౦రూపాయిలు సహాయమొసర్చిరి సేటు నరసింగఖాను గారు మిఠాయిరకులు బాలబాలికలకు మిఠాయిపంచిపెట్టెను గణపతిరావు దేశపాండ్యా వకీలుగారు కృతజ్ఞతదెల్పిరి

రాకపోకలు

ఎన్నికలలో అక్రమము

ఈవిషయమున హైదరాబాదులోని పలుతావులవోటరుచాలాఆశాభంగమునుచెందిరని తెలియుచున్నది, సఫాయీ పన్నుచెల్లించువారి సంఘమొకటి త్వరలో ఏర్పడనున్నదట!

శ్రీ వామననాయకుగారు

౧౫ఆజూరునాడు సాయంత్రము వోట్లులెక్కింపబడినతరువాత వీరు బొంబాయి కాంగ్రెసునకై బయలుదేరిరి

కాంగ్రెసుకు వెళ్లుట

౨౦ ఆజూరునాడు హైదరాబాదు కాంగ్రెసు కమిటీ పక్షమున చాలమంది బొంబాయికాంగ్రెసుకు వెళ్లినారు

గోలకొండ పత్రిక

భావనామ సం॥ అశ్వయుజ బ॥ 3

సోమవారము

పురపాలకసంఘపు ఎన్నికలు

మొన్న ఆజూరుగడచిన తేదినాడు ఈనగరమున జరిగిన పురపాలకసంఘపుయెన్నికలు చిరకాలము నుండి మాంద్యావస్థయందున్న యిచటిప్రజలలో సంచలనము కలిగించినవని నిస్సంశయముగ చెప్పవచ్చును. గస్తీనిషాన్ 53 ఏర్పరచినఆటంకమువల్ల యిష్టమువచ్చినప్పుడెల్ల కోరినవారందరు బహిరంగసభలను జరుపుకొనుటకు అవకాశములు లేకపోయెనుగాని, లేనిచో నగరములోని కలకలము, ఉత్సాహము యింకను యెంతో ఆశ్చర్యముగనుండెడివి.

మననగరములోని విద్యావ్యాప్తిని, ప్రజాప్రతినిధి పరిపాలనయననేమో యిచటిపౌరులకు విశదముగా తెలియుటకుగల సౌకర్యములను, ప్రస్తుతపుఎన్నికలప్రథమత్వమును దృష్టిలోనుంచుకొనినచో, నియోజకులు (వోటర్లు) తమవిధిని మొత్తముమీద తృప్తికరముగ నెరవేర్చిరని చెప్పవచ్చును. కొన్నిహల్కాలలోని వోటర్ల హృదయములలో అచటియెన్నికల యేర్పాట్లను గూర్చి జనించిన అసంతృప్తియు, తత్ఫలితముగా నగరమున నిపుడు కనబడు కలకలమును దీనికొక విధమైన సూచకములే.

ముఖ్యముగ జేహల్కాలోను నగరమునందలి నాలుగవ హల్కాలోను యిట్టి అసంతృప్తికి అవకాశమిచ్చునట్టిగ యేర్పాటులుండెనని విశ్వాసపాత్రులగు పెద్దమనుష్యులే చెప్పుచున్నారు. ఇపుడు ఈఅసంతృప్తి ఫలితముగ మునిసిపాలిటీకమిషనరుకు వోటర్ల నుండియు, అభ్యర్థులనుండియు దరఖాస్తులు పోయియున్నవి. ఈదరఖాస్తులలో చెప్పబడియుండు దోషారోపణలు చూడగా, పోటీచేయు రెండుపక్షములలో ఒకపక్షమునకు పక్షపాతము చూపబడెనను అభిప్రాయమును పుట్టించునట్లున్నవి. పక్షపాతమనుమాట యెంతవఱకునిజమో అబద్ధమోగాని లోన్నిచ్చుచోట పోలింగుఅధికారులలో కొందరు హైదరాబాదుబులెటిన్ పత్రికాప్రతినిధికి చెప్పినట్లు ఆయెన్నికలరోజున ఉద్యోగులకు విశ్రాంతియే మాత్రము గానిలేనందువలనసక్రమమైనపద్ధతులు జరుగకుండ లోపములు జరిగియుండవచ్చును. కాని ఏమైనను వోటరులకును, అభ్యర్థులకును అసంపూర్ణమై క్రమము దప్పిన యేర్పాటులను కలుగవలసినదిగ కలిగినది. ఈ విషయమున ప్రజాభిప్రాయ ... ఏమిచేయవలసి ... దియు ... అధికారులు ఓపికతో పరిష్కరించి ... జరుపుబడునను వ్యర్థతలే ప్రజలకు ... వారికి గయ్యాముయిలగు ప్రసాదమును అప్పగించిన పవిత్రమైనవిధిని సక్రమముగా ఉపయోగించుకొనవీలు లేకపోయెగదాయని మాత్రమేగాక, అధికారులు ఉదారభావముతో ప్రజలకోర్కెలను ఈవిషయమున తప్పక సంతృప్తి పరతురని నమ్ముచున్నాము.

—

అఖిలభారత సోషలిస్టులతీర్మానము

—

అఖిలభారత సామ్యవాదులసభవర్గీలో అక్టోబరు ౨౧ వారు మధ్యాహ్నము మూడుగంటలకు సమావేశమయ్యెను.

అఖిలభారత సామ్యవాదులసభయొక్క విషయనిర్ణయసభవారు అక్టోబరు ౨౧ తేదిమధ్యాహ్నము సమావేశమై రెండు గంటలకాలము చర్చజరిగినమీదట విషయనిర్ణయసంఘమువారు క్రింది తీర్మానములు గావించిరి.

భారతదేశమందలి యున్ని ప్రాంతములనుండియు దాదాపు ౧౫౦ మంది ప్రతినిధులు హాజరైరి. సభవారు నిబంధనావళిని వ్రాయుటకేర్పరుపబడిన కమిటీసలహాలను స్వల్పమార్పులతో అంగీకరించిరి. పార్టీఉద్దేశ్యము సంపూర్ణస్వాతంత్ర్యము సంపాదించుటయని మాత్రమే యుండుటకుబదులు దానిని కొంత విపులముచేసి సంపూర్ణస్వాతంత్ర్యమనగా బ్రిటిషుసామ్రాజ్యమునుండి సంపూర్ణముగా విడిపోవుటయని యుంచవలెనని బొంబాయిప్రతినిధియగు బాట్లివాలాగారు సవరణప్రతిపాదించిరి. చిత్తునిబంధనావళిలోనున్నట్లు పార్టీయుద్దేశ్యము పోషలిస్టుపద్ధతులపై సంఘమును పునర్నిర్మించుటయనుటకు బదులు కార్మికకర్షకులప్రజాస్వామ్యము నేర్పరచుటయని యుంచవలెననికూడ ఆయనకోరెను. ఈ కొలదిసంవత్సరములలో సంపూర్ణస్వాతంత్ర్యము అనుపదముయొక్క అర్థము అనేకవ్యాఖ్యలు పొందియుండెననియు ఇప్పుడు దానిని నిర్వచించుట ఎక్కువావశ్యకమగుచున్నదనియు బాట్లివాలాగారు చెప్పిరి. కావున సంపూర్ణస్వాతంత్ర్యమనగా బ్రిటిషుసామ్రాజ్యమునుండి పూర్తిగావిడిచిపోవుటయని తాను స్పష్టముగా నిర్వచించదలచెను. సాంఘికపద్ధతులమీద నాధారపడు సంఘము అనుమాటకు తాను అభ్యంతరమేమియు చెప్పకుండెనుగాని, అట్టిసంఘము ఒకనిరంకుశాధికారికి లోబడియుండవచ్చును. కాని భారతదేశమునకు హిట్లరుగాని, ముసోలినీగాని యవసరములేదు. అధికారము జనసామాన్యముచేతులలోనుండుట తనయభిమతము. నిబంధనావళినివ్రాసిన కమిటీకార్యదర్శియగు బొంబాయిప్రతినిధియగు మసానీగారు సవరణయందలి మొదటిభాగము నంగీకరించెను. అనగా సంపూర్ణస్వాతంత్ర్యమునకర్థము బ్రిటిషుసామ్రాజ్యమునుండి పూర్తిగావిడిపోవుటయని నిర్వచించుటకాయన అంగీకరించెను. కాని సాంఘికపద్ధతులపై నాధారపడు సంఘము అనుదానివిషయమై బాట్లివాలాగారు ప్రతిపాదించిన సవరణనాయన నిరాకరించెను. సభవారు చాలకాలము చర్చించి బాట్లివాలాగారి సవరణను నిరాకరించిరి. భారతజాతీయసభలో సభ్యులైయుండి పార్టీఉద్దేశ్యములకు వ్యతిరేకముగానున్న సాంఘిక రాజకీయసంస్థలలో సభ్యులుగా లేనివారందరును పార్టీలో సభ్యులుగా నుండవచ్చునని అంగీకరింపబడెను. ప్రతికాంగ్రెసురాష్ట్రమునందును కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ యుండవలెనని మంయొక సవరణద్వారా తీర్మానింపబడెను. సభ్యత్వపు చందా రెండణాలనుండి ౧ అణాకు తగ్గింపబడెను. సభ్యులును, రాష్ట్రీయసంఘములును తప్పుచేసినచో పార్టీకార్యనిర్వాహకవర్గమువారు ౨/౩ వంతుల అధిక సంఖ్యతో శిక్షింపవచ్చునని తీర్మానింపబడెను. పార్టీయొక్క ఉద్దేశ్యములను సాధించుటకై జాతీయమహాసభలో తీవ్రముగా ప్రయత్నింపవలెనని సభవారుతీర్మానించిరి. పార్టీయొక్కయుద్దేశ్యమేమనగా, జాతీయ రాజకీయ ఆర్థికజీవనమునందు కార్మికకర్షకులు పాల్గొనునట్లుచేయుట, స్వాతంత్ర్యమును. సోషలిస్టుసంఘమును రూపొందుటకై ప్రయత్నములు సలుపుట, సామ్రాజ్యవిజృంభణార్థమైన యుద్ధములను తీవ్రముగాప్రతిఘటించి, అవిసంభవించినచో లభించినయవకాశమును జాతీయోద్యమమును తీవ్రముగా కొనసాగించుట కుపయోగించుట. ఎప్పుడుగాని బ్రిటిషువారితో భారతరాజ్యాంగవిధానము విషయమై రాజీపడుటను నిరాకరించుట, అధికారము సంపాదించిన యనంతరము భారతరాజ్యాంగనిర్మాణము చేయుటకు ప్రజాప్రతినిధిసభ్యులను సమావేశపఱచుట. సభకు జయప్రకాశ్ గారు కార్యదర్శిగా నెన్నుకొనబడెను.

సంపూర్ణస్వాతంత్ర్యమనగా నుత్పత్తిచేయు జనసామాన్యమునకు నధికారప్రాప్తి యనియర్థము. ఎప్పుడుగూడ బ్రిటిషు సామ్రాజ్యమునకు అంగీకరింపకుండుటయు, లోబడకుండుటయు నుద్దేశ్యముయొక్కతత్త్వము.

రాజకీయస్వాతంత్ర్యమనగా మలమలమాడుచున్న కోటానుకోట్లప్రజలకు నిజమైనఆర్థిక స్వాతంత్ర్యమని యర్థము. కావున భారతరాజ్యాంగవిధానము ఈ క్రింది సూత్రములపై నాధారపడియుండవలెనని తీర్మానింపబడుచున్నది.

ఆధికారము ఉత్పత్తిదారులకు సామాన్యులకు సంక్రమింపవలెను.

దేశముయొక్క ఆర్థికజీవనమును ప్రభుత్వము నిర్ణయించి కొనసాగింపవలెను.

ముఖ్య, ప్రతి, జనపదార పరిశ్రమలు, నౌకలు, గనులు, బ్యాంకులు, ప్రజోపయోగసంస్థలు సంఘమునకంతటికిని లోబడియుండవలెను.

ఉత్పత్తికి, పరపతికి, అమ్మకమునకు పరపతిసంఘము లేర్పరుచుట

విదేశీయ వాణిజ్యము ప్రభుత్వము చేతిలోనుండవలెను.

భూమిని కర్షకులకు తిరిగిపంచిపెట్టుట

దేశములో వ్యవసాయమును సమష్టిగాచేయించుట

కార్మికకర్షకులు బాకీయున్న ఋణములనుతీర్చుట

పనిచేయగల ప్రతివానికి ప్రభుత్వము వారుపనికల్పింపవలెను. పనిలేనివానికి, ముసలివారికి, జబ్బువారికిపనులు సహాయముకల్పించుట బాలింతలకు ప్రసూతులను నేర్పాటుచేయుట.

అవసరములనుబట్టి ప్రతివారికి వస్తువులనిచ్చుట. సార్వజనిక వోటింగు హక్కుండును.

జాతిమతవర్ణవివక్షతను ప్రభుత్వము పాటింపరాదు.

ప్రభుత్వమువారు స్త్రీపుంభేదము చేయరాదు.

ఈ క్రిందివానికై కార్మికకర్షకులు ప్రయత్నింపవలెను.

వాక్ పత్రికాస్వాతంత్ర్యము, నిర్బంధశాసనములు, కార్మికులహక్కులకు వ్యతిరేకమగువానిని రద్దుచేయించుట. రాజకీయఖైదీలను విడుదలచేయించుట. జాతీయపోరాటములో భూములుపోయినవారికి తిరిగివానినిప్పించుట. ఉచితప్రారంభవిద్య నేర్పుట. సైనికవ్యయముతగ్గించుట. కార్మికులస్థితిబాగుచేయించుట. భూమితనఖాబ్యాంకుల నేర్పాటుచేయుట ఇత్యాది

—

౪౮ వ అఖిలభారత దేశీయ కాంగ్రెసు మహాసభ

అఖిలభారత దేశీయ కాంగ్రెసు మహాసభ అక్టోబరు ౨౬ వ తేది రాత్రి 8 గంటలకు బొంబాయిలో అబ్దుల్ గఫూరు నగరములో సమావేశమయ్యెను. నగరమును ఆనుకొని యుండు అరేబియా సముద్రపు నీటిపైనుండి చల్లని గాలులు వీచుచుండగా, నానావర్ణముల దీపములతో నగరమంతయు ఇంద్రనగరమువలె నుండెను. దాదాపు రెండువేలమంది కాంగ్రెసు ప్రతినిధులును, అంతకు ఎన్నియోరెట్లు మించిన ప్రేక్షకులును క్రిక్కిరిసియుండిరి. అధ్యక్షుడగు బాబు రాజేంద్రప్రసాదుగారు గాంధిమహాత్మునితోను, నారిమన్ గారితోను, సరోజినీ దేవితోను కలిసి ఉత్సవవైభవము మహాసభామందిరము ప్రవేశించగానే సభలోనున్న కాంగ్రెసు ప్రతినిధులయొక్కయు, ప్రేక్షకులయొక్కయు జయజయధ్వనులు మిన్నుముట్టెను. అంతట అరగంటకాలము ప్రార్థన "వందేమాతరం" గీతమును పాడుట మొదలగు ఆచారకాండ నిర్వర్తించబడెను. తర్వాత ఆహ్వాన సంఘాధ్యక్షులగు కే. యఫ్. నారిమన్ గారు అందరికిని స్వాగతమిచ్చుచు ఉపన్యసించిరి.

* * *

అంతట బాబు రాజేంద్రప్రసాదుగారు తప్పట్ల హర్షధ్వానములమధ్య మహాసభాధ్యక్షులుగా వరింపబడిరి. అంతట మహాసభాధ్యక్షునికి పలువురినుండి వచ్చిన విజయ సందేశములు చదువబడెను, అందులో ఐర్లండులో లేబరుపక్షమునకు చెందిన ఫెన్నర్ బ్రాక్వే గారినుండియు, జపానులో ప్రధాననగరమగు టోకియోలో "గ్రేట్ ఏష్యా యిండియా ఇండిపెండెన్సు అసోసియేషను" నుండి వచ్చినదియు విదేశీయులనుండి వచ్చినవి.

ఈసందేశములను చదువుట పూర్తియైనపిదప మహాసభాధ్యక్షుని ఉపన్యాసము జరిగెను.

* * *

బాబు రాజేంద్రప్రసాదుగారి అధ్యక్షోపన్యాసము

అధ్యక్షోపన్యాసము

అధ్యక్షులగు బాబు రాజేంద్రప్రసాదుగారు మొదట "యాభై సంవత్సరములు నిరంతర కృషిసల్పి అష్టకష్టముల కోర్చి నేటికిని మనమిచట సమావేశమైయుండుటకు అష్టకష్టములనుభవించిరి. డాక్టరు అనిబీసెంటమ్మ, సర్ శంకరన్ నాయరు, సర్ సయ్యద్ హసన్ ఇమాం, [illegible], దేశప్రియ జితేంద్ర మోహన సేనగుప్త, ఏ. రంగస్వామి అయ్యంగారు [illegible] నాయకులు స్వర్గస్థులగుటచే దేశమునకు కలిగిన లోటును రాజేంద్రప్రసాదుగారు పేర్కొనిరి. యా కీ॥ శే॥ నాయకులను దేశసేవాపరాయణులై అహార్య త్యాగమొనర్చి యిప్పుడు బందీకృతులైయున్న నాయకులను కృతజ్ఞతావందనములర్పించుట సభవారి యుదటికృత్యమని హెచ్చరించి రాజేంద్రప్రసాదుగారు ఈ దేశీయమహాసభకు అధ్యక్షునిగా నన్నెన్నుకొనుటకు పదిమాసములక్రిందట భూకంపమువలన నష్టపడిన బీహారురాష్ట్రమునకు యావద్భారతదేశము చూపిన ఖేదబుద్ధి [illegible]. సహాయము చేసినందుకును కృతజ్ఞతను చెల్పిరి.

తర్వాత అధ్యక్షుడు కాంగ్రెసుయొక్క భవిష్యత్కార్యవిధానమును నిర్ణయించుటకు మద్రాసులో జరిగిన ౫౦ యేండ్లనుండి కాంగ్రెసు అనుభవించిన వివిధదశల సింహావలోకనము గావించెను.

"౧౯౩౧ మార్చి నెలలో [illegible] సక్రమముగా గతకాంగ్రెసు మహాసభ సమావేశమైయుండెను. గాంధి, ఇర్విను ఒడంబడిక ప్రస్తుతించదగినది. ఆ ఒడంబడికవల్ల అఖిలభారతదేశమునకు ఎంతయును సుస్థిరశాంతి సమాధానములు ఏర్పడగలవని ఆశపడ్డారు. సత్యాగ్రహ సమరముకూడ ఇపుడు విరమింపబడినది. కనుక రెండవ రౌండుటేబిలుసభకు మహాత్ముడు వెడలి మరలివచ్చిననాటనే, ఏపరిస్థితులవల్ల మరల సత్యాగ్రహోద్యమము సాగింపవలసి వచ్చెనో ఆ కారణాంతరముల నన్నింటిని పూసగ్రుచ్చినట్లుగా పేర్కొనుటయిపుడనావశ్యకము. కాని [illegible] చెప్పినచాలును. గాంధి ఇర్విను ఒడంబడిక [illegible] ప్రభుత్వాధికారులు [illegible] ఒడంబడిక వ్యర్థమునట్లుగా వచ్చెను. చిట్టచివరకు ఇర్విను ప్రభువు వైస్రాయి పదవినుండి పోయెను. విల్లింగ్డను ప్రభువు వైస్రాయిగా వచ్చెను. ఇర్విను ప్రభువు అనవసరముగా లోబడి లొంగిపోయెనని, అట్టి లొంగుబాటు తప్పని [illegible] ప్రభుత్వాధిపతులు భావింపసాగిరి. ప్రభుత్వముయొక్క ధోరణి యంతయు మారిపోయినది. రెండవ రౌండుటేబిలుసభ ముగియుగానే, కాంగ్రెసుసభ ఆకస్మికముగా అణచివేయవలెనని గట్టి ప్రయత్నములు చేయబడెను. కాంగ్రెసుసభవారి కోరికలను నెరవేర్చుట అసాధ్యమనియు గవర్నమెంటువారు [illegible] తీర్పుచేసిరి. [illegible] ఇంగ్లాండు దేశములోకూడ [illegible] సందర్భములన్నియు మారిపోయెను.

ఆచటి కార్మికపక్షమువారికి ప్రభుత్వాధికారము తొలగిపోయెను. కన్సర్వేటివు పక్షమువారికి (సంస్కరణ ప్రతికూలురకు) అధికారప్రాబల్యము చేతికివచ్చెను. అందువల్ల వైస్రాయిగానుండిన ఇర్విను ప్రభువుయొక్కయు, ఇండియా కార్యదర్శిగానుండిన వెడ్జివుడ్ బెన్ గారియొక్కయు వ్యవహారధోరణి యంతయును తారుమారయ్యెను.

గాంధిమహాత్ముడు రౌండుటేబిలు సభనుండి [illegible] ఇంగ్లాండునుండి రాగానే చాలమెలకువతో [illegible] ప్రయోగము చేయబడిన విపరీతపరిస్థితులు దేశములో కన్పించెను. సంయుక్త పరగణాలయందు పన్నుల నిరాకరణము తీవ్రముగా విజృంభించుచున్నదను నెపమొకటి సూచింపబడెను. కాని, పంటలధరలు పడిపోవుటవల్ల రైతులు శిస్తులు చెల్లింపజాలమని మొఱపెట్టుకొనుటచేత కాంగ్రెసునాయకులు శిస్తురిమీషనుల విషయములో గవర్నమెంటు అధికారులతో సంప్రతించుచుండిరి. ఆసంప్రదింపుల పర్యవసానము తెలియువరకు మాత్రము రైతులు శిస్తులను చెల్లింపక నిలిపియుండిరి. దీనినే పన్నుల నిరాకరణోద్యమముగా ప్రభుత్వమువారు పేర్కొనిరి. పండిత జవహరిలాలు నెహ్రూ గారిని, షిర్వాణీ గారిని, [illegible] గారిని మహాత్ముడు మరలివచ్చిన రెండుదినముల ముందు అరెస్టుచేసిరి. అబ్దుల్ గఫూరుఖానుగారిని, వారి అనుచరులను తాతలనాటి ప్రాతచట్టములోని ఒకదఫా ప్రకారము అరెస్టుచేసి ఖైదీలనుగా నిర్బంధించియుంచిరి. కొన్ని దారుణమైన చండశాసనములను (ఆర్డినెన్సులను) బెంగాలు రాష్ట్రమునందు అనుభవపరచిరి. అటువంటి మరికొన్ని ఆర్డినెన్సులను (అత్యవసర శాసనములను) సంయుక్త పరగణాలలోను సరిహద్దు రాష్ట్రములలోనుగూడ వర్తింపజేసిరి. మహాత్ముడు ఇంగ్లాండునుండి ఓడ ఎక్కివచ్చుచు మార్గమధ్యములోనే కొన్ని అభిప్రాయ ప్రకటనలను గావించెను. వీలైనంతవరకు ప్రభుత్వమువారితో సహచర్యములకు సిద్ధముగానున్నానని వ్రాసెను. కాని బొంబాయిలో ఓడదిగగానే, తన సహచరులగు ప్రముఖుల నేకులు అరెస్టుచేయబడుటయును దారుణశాసనములు క్రొత్తక్రొత్తవి అమలుజరుపబడుటయును తెలిసికొనెను. ఇంకను వీలైనంతవరకు సమాధానపద్ధతి నేదైన నొకదానిని [illegible] గాంధి యత్నించెను, అందుకొరకై వైస్రాయియగు విల్లింగ్డనును సందర్శించి మాట్లాడుటకు కనకాలమొసంగవలసినదని దరఖాస్తు పంపుకొనెను, కాని, వైస్రాయి తాను దర్శనమిచ్చి మాట్లాడుటకు వీలులేదని [illegible] బదులుచెప్పెను. బెంగాలు రాష్ట్రమునకును సంయుక్త పరగణాలకును, సరిహద్దు రాష్ట్రమునకును సంబంధించిన విషయములనుగూర్చి ప్రస్తావింపనియెడలనే వైస్రాయి దర్శనమిచ్చి గాంధితో మాట్లాడెదనని ఒక షరతు ఏర్పరచెను. అందువల్ల మహాత్ముడిక గత్యంతరములేక సత్యాగ్రహోద్యమమును మరల ఉపక్రమించుటకు సిద్ధముకావలెనని కాంగ్రెసు వర్కింగు కమిటీకి సలహానిచ్చెను. కట్టకడపటి ప్రయత్నముగా మరొకసారి గాంధి మహాత్ముడు చేసెను. ఏషరతులును లేకనే సందర్శనమిచ్చి మాట్లాడుటకు అవకాశమీయవలెనని మరొకసారి మహాత్ముడు వైస్రాయికి తంతివార్త పంపెను. [illegible] కాంగ్రెసువర్కింగు కమిటీవారు సత్యాగ్రహమును తిరిగి ప్రారంభింప నున్నారనియు వైస్రాయికి మహాత్ముడు తన విజ్ఞప్తిలో స్పష్టముగా తెలియజేసెను. కాని, ఆ విన్నపమునకు ప్రత్యుత్తరము మహాత్ముని అరెస్టుచేయుటయును, సర్దారువల్లభాయి పటేలును, ఇతరకాంగ్రెసు నాయకులను అరెస్టు చేయుటకును జారీచేయబడిన వారంటులే.

కాంగ్రెసు పక్షముపై [illegible] దెబ్బగా పడినది. ఈదెబ్బతో కాంగ్రెసు ఉద్యమమంతయు అణగద్రొక్కివేయగలమని ప్రభుత్వమువారు ఊహించిరి. కాంగ్రెసువారు మాత్రము తగినప్రయత్నములో లేనప్పుడునను, పెద్దనాయకులందరును అకస్మాత్తుగా అరెస్టుచేయబడుటవల్ల ఉద్యమమును కట్టుదిట్టముచేసి అంగబలము ఏర్పాటుచేయుటకు తగిన సంప్రతింపు, సలహాలకవకాశము లేకపోయినను వర్కింగుకమిటీవారు చూపించిన వ్యవహారమార్గమును దేశమంతయును సమయస్ఫూర్తిగా అనుసరించి సత్యాగ్రహమును సాగించియుండెననుట కనుమానము [illegible]. వేలకొలదిజనులు [illegible] జైళ్ళకుపోయిరి, లాఠీదెబ్బలకు గురియైరి; తుపాకులకాల్పులకు గురియైరి. జరిమానాలకుబడిరి. ఆస్తియంతయును సర్వస్వము [illegible] సత్యాగ్రహమును విడిచిపెట్టలేదు. [illegible] దెబ్బలను సహించినను ఉద్యమము మాత్రము అణగద్రొక్కబడలేదు, మాసముల పర్యంతము అవిచ్ఛిన్నముగా సాగెను. అధికారులు ఆశ్చర్యపరవశులైరి. కాంగ్రెసుసభయొక్క అత్యవసర సమావేశము ఢిల్లీలోను కలకత్తాలోను జరుపబడెను. ఆసందర్భములందు అనేకులు అరెస్టుచేయబడిరి. లాఠీప్రయోగము ప్రజలపై ప్రయోగింపబడెను. [illegible] ప్రభుత్వ [illegible] వివరించుట అనవసరము. అప్పుడు జారీచేయబడిన చండశాసనములలోని దారుణ [illegible] పరిశీలించిన [illegible]. అనేక ఆర్డినెన్సులే శాసనసభ్యులద్వారా స్థిరశాసనములైనవి. [illegible] న్యాయవిచారణసభలకు న్యాయవిచారణ ప్రసక్తి [illegible]. పోలీసు అధికారులకే సర్వాధికారము [illegible], పత్రికల [illegible] క్రొత్త నేరములు కల్పింపబడెను. ఒకరి నేరమునకు మరొకరిని శిక్షించుటయను [illegible]

ప్పామండిని శిక్షించుటకును అధికారము లొసగ్పింపబడెను ఈ శాసనములుగాక, బెంగాలురాష్ట్రమునందలి విప్లవకారులయు ద్యమమును అణచివేయుటకు ఆరాష్ట్రమునకు ప్రత్యేకశాసనము వర్తింపజేయబడెను అందువల్ల దేశాభ్యుదయార్థమై సాగింపబడుసదుద్యమములుకూడ, పోలీసువారికి వెరచి విరమింపబడెను ఈవిప్లవకారుల రాజకీయహత్యలను గూర్చి కాంగ్రెసువారు తమ అభిప్రాయమును నిరుష్టముగా వెల్లడించియున్నారు ఈ రాజకీయహత్యలను నిరసించెడి గాంధిమహాత్ముని సదుద్బోధనలవల్ల రాజకీయహత్యా ప్రయత్నములందు ప్రజలకు విముఖత్వము కలుగజేయబడెను కాని ప్రభుత్వమువారికఠినదారుణ చర్యలవల్ల రోషావేశులైయున్న ప్రజలను నయవాక్యములతో నొప్పించుట కాంగ్రెసునాయకులకు దుష్కరకార్యమయ్యెను దేశమును అంతకంతకు బ్లోలములకీడ్చి భీభత్సము చేయుననియు ఈ రాజకీయదురాగతములు హిందూ సాంప్రదాయ విరుద్ధములనియు కాంగ్రెసువారు చెప్పుచు వాదించి ఖండించుచు నేయున్నారు కాని, ప్రభుత్వనిరంకుశత్వమువల్ల యువకులలో నావేశమును ఉపశమింపజేయుట అసాధ్యమగుచున్నది.

దేశమిప్పుడు ఆర్థికసంక్షోభములో మునిగియున్నది ఈస్థితిలో ఖజానావ్యవహారములను మనప్రభుత్వమువారు మనదేశక్షేమము నకుఅనుకూలముగాగాక ఇంగ్లాండుదేశక్షేమమునకనుకూలముగా నడిపించుచున్నారు రైతుల శిస్తులను చెల్లింపజాలనిదురవస్థలపాలైయున్నారు, ఆకలియెదుమలబడుచున్నారు ప్రభుత్వమువారికి ద్రవ్యముతక్కువగుటవల్ల ప్రజాహిత కార్యములకు మంజూరుచేయవలసినద్రవ్యమును చాలవరకు తగ్గించియుండిరి, దేశములో వ్యాపారము మందగించినది రమారమి ౭౦౦ కోట్ల రూప్యములవిలువగలబంగారము మనదేశమునుండివిదేశములకు గుమాయైనది దేశములోజీవనోపాధులులేక అల్లాడునిరుద్యోగులసంఖ్యమితిమీరుచున్నది యీనిరుద్యోగులసంఖ్య వెనుకటి మామూలుదినములలోనే అత్యధికముగా నుండెను అట్టి నిరుద్యోగులసంఖ్య లెక్కకుమిక్కిలిగానుండుటవల్లనే ప్రభుత్వమువారుఅట్టివారిలెక్కజాబితాలు తయారుచేయజాలకపోయిరి ఇటీవలగడచినసంవత్సరములలో ప్రభుత్వఋణము ఎక్కువగా పెరిగినది పన్నులభారము హెచ్చింపబడినది దారిద్ర్యములో మునిగియున్నప్రజలనేక్రొత్తపన్నులతో మరింతపీడించుచున్నారు. పైఉద్యోగస్థులజీతములనుతగ్గించుటకైకొంతవరకును, దేశస్వాతంత్ర్యముకొరకై ప్రజలుచేసెడి ఆందోళననణచివేయుటకై కొంతవరకును ప్రభుత్వాదాయము ఖర్చుచేయబడుచున్నది

భారతదేశమునకు ఆపదదాయకమనియు ముఖ్యముగా దేశములోనిరైతాంగమునకు నష్టదాయకమనియు దేశములోనివ్యవహారజ్ఞులందరును ఒటావాఒడంబడికను ఏకగ్రీవముగా ఖండించియుండిరి ఒడంబడికప్రకారము ఎగుమతి దిగుమతిరవాణాసరకులపై సుంకములు విధింపబడెను అనుకొనినప్రకారముగా వర్తకములేకన్పించెను ఒటావాఒడంబడికమూలముగా బ్రిటిషుసామ్రాజ్యములోచేరిన దేశముల సరకులఅభివృద్ధిపొందించి వారికిపైతక్కువరేవుసుంకములు విధింపబడవలెననిరి బ్రిటిషువ్యాపారపక్షపాతముగానెడి రథచక్రములకు భారతదేశమునుకూడకట్టిగట్టి యీడ్చుకొనిపోవుచున్నారు

ఖండాంతర భారతీయులు

ఖండాంతరములందున్న భారతీయుల యవస్థయు విచారకముగానున్నది బ్రిటిషుసామ్రాజ్యములో చేరిన వలసరాజ్యములందలి భారతీయుల కష్టనిష్ఠూరములను గూర్చి మనము చిరకాలమునుండియు మొఱపెట్టుచునేయున్నాము అందువల్లనే మనము బ్రిటిషు సామ్రాజ్యము వెలుపల సంపూర్ణ స్వాతంత్ర్యము కావలెనని కోరుటకూడ సంభవించినది ఈ వలసరాజ్యములలో భారతీయులు చిరకాలవాసులై యుండి సంపాదించిన హక్కుభుక్తములుకూడ వారికి లేకుండ తొలగింపబడుచున్నవి ఆయా వలసరాజ్యములలోని భారతీయులు అచటచేరి కృషిచేయుటవల్లనే ఆయా వలసరాజ్యములు నేడు సుభిక్షములై యున్నతదశకునికి వచ్చినవి ఆవలసరాజ్యములందు పుట్టి పెరిగిన భారతీయులుకూడ అచటి పౌరులుగా పరిగణింపబడజాలరట వారితో ఇక పక్కనెక్కడ పనిలేదు కనుక వారిని తరిగి భారతదేశమునకు పొమ్మనుచున్నారు బ్రిటిషుసామ్రాజ్యములో చేరిన ఏప్రాంతమునందుగూడ భారతీయులు వర్ధిల్లుటకవకాశములు లేవు కాని, భారతదేశములోనికి విదేశీయులు వచ్చి ఆస్తిగతులను సంపాదించి హక్కుసౌకర్యములను కలిగి సుఖముగా జీవింపవచ్చును ఇటీవల జాంజిబారులోని భారతీయులను అచట నాగరులు లేకుండ క్రొత్తశాసనములను జేసి అచటి భారతీయులను ఇరకునపెట్టి పొక్కవేయుచున్నారు జాంజిబారులోని సుల్తాను

తోడను, అచటి మహమ్మదీయులతోడను భారతీయులు మైత్రితో వ్యవహరించి వృద్ధిలోనికి వచ్చియుండిరి క్రొన్ని క్రొత్తచట్టములను జమారుగా అమలుపరచబడెను ఈశాసనములవల్ల అచటి భారతీయులు అచట భూమిని సంపాదించుట కవకాశము తొలగింపబడెను ఈచట్టము క్రొత్తగా అరాభియానుండి అచటికి వచ్చెడి ఆరబ్బులకు వర్తించదు కాని అచట చిరవాసులైయున్న భారతీయులకు వర్తించును అయితే స్వదేశమైన భారతదేశములో భారతీయులే ప్రాతినిధ్య సౌభాగ్యములు రానున్న రాజ్యాంగ సంస్కరణ విధానములోకూడ అనిర్ణయము పొందింపబడని సందర్భములో ఇక ఖండాంతర భారతీయులకు అట్టిహక్కులు లేవనుట వింత కాదు. స్వదేశములలోని భారతీయుల దుస్థితితొలగిన కొలందియును ఖండాంతర భారతీయుల దుస్థితికూడ క్రమేణ తొలగగలదని మాత్రము మారదేశీయులయిన మన భారతీయులు అభయహస్తము నొసంగగలము తనకక్కికొలంది ఖండాంతర భారతీయుల దుస్థితిని విచారించి వారిదుస్థితిని దారింపగల మార్గముల నాలోచించి వారికి చేదోడువాదోడుగా పనచేయుచున్న దీనబంధు సి యఫ్ ఆండ్రూసు గారికి మనకృతజ్ఞతాపూర్వకవందనము లాచరింపవలసి యున్నది

ద్విగుణాత్మకమైన ప్రభుత్వవైఖరి

౧౯౩౧ వ సంవత్సరములో వైస్రాయియగు ఇర్విను ప్రభువు రౌండుటేబిలు సభాసమావేశ్యతను వెల్లడించినప్పుడు ప్రభుత్వధోరణిని విశదపరచెను ఆ ప్రభుత్వధోరణియందు రెండు ముఖ్యలక్షణములు కలవు వానినే విల్లింగుడను ప్రభువు పలుమారు నొక్కివక్కాణించెను ఒకవైపున రాజ్యాంగవిధానపురోభివృద్ధికై ప్రభుత్వమువారు పాటుపడెదరట మరొకవైపున విప్లవోద్యమమును దేశములో తలయెత్తకుండ అణచివేయుదురట మొదటి విషయమును సాధించుటకై రౌండుటేబిలు సభ జరుపబడెను కొన్ని నిర్ణయములు చేయబడెను భారతీయులలో సంప్రతింపులుజరిగెను ఆనిర్ణయమును గూర్చి జాయింటు పార్లమెంటరీ కమిటీ ఆలోచింపబడుచున్నది ఆ నిర్ణయముల సంపుటీకరమే శ్వేతపత్రము

ఇక రెండవవిషయమును సాధించుటకై ప్రభుత్వమువారు సత్యాగ్రహోద్యమమును నిర్దాక్షిణ్యముగా అణచివేయవలెనని పూనుకొనిరి మొదటివిషయములో ప్రభుత్వమువారి శ్రద్ధాసక్తులెట్లున్నను, రెండవవిషయములో వారి కార్యదీక్ష ప్రజలకు ప్రత్యక్షమైనది వేలకొలది ప్రజ లనేకహింసలపాలైరి దారుణమైన జమారుశాసనములు జారీచేయబడెను విప్లవోద్యమమునేగాక సక్రమాందోళనమును గూడ సర్కారువారు అణచివేయసాగిరి ఇక రాజ్యాంగసంస్కరణ ప్రయత్నముల విషయములో ఏవోకొన్ని పేరాసలుమాత్రము వీరమాటలువమ్ముమోసపోయెడివారికి కలుగజేయబడెను మొత్తముమీద మూడు రౌండుటేబిలుసభలు జరిగినవి కొన్నికమిటీలు సబుకమిటీలు, అంతులేకుండ సమాలోచనలు చేసిరి ఆ ప్రతిపులు చాలవని జాయింటు పార్లమెంటరీకమిటీ ఒకటి ఏర్పడెను ఇంకను కాలక్షేపము జరుగుచున్నది [illegible] సంవత్సరమునుండియు, యీ రాజ్యాంగ సంస్కరణముల ప్రణాళికను గూర్చి వాగ్వాదములు జరుగుచునేయున్నవి ఇంతటి దీర్ఘాలోచనవల్ల మనమితవాదుల కోరికలైనను యీడేరునో యీ డేరవో మున్ముందింకను చూడవలసియే యున్నది

శ్వేతపత్రము

ఈ శ్వేతపత్ర విధానము కేవలము ఆశాభంగకరమని యు అసంతృప్తికరమని యు తజ్ఞులగు పెద్దలందరును నిరసించియేయున్నారు సంపూర్ణ స్వాతంత్ర్యమే భారతీయుల పరమావధియనియు, సైనిక వ్యవహారములందును ఖజానా వ్యవహారములందును విదేశములతోకూడిన రాజ్యాంగ విషయములందును, స్వదేశ పరిపాలనా వ్యవహారములందును భారతీయులకే సర్వాధికారముండుటయే సంపూర్ణ స్వాతంత్ర్యమనియు వాదించెడి కాంగ్రెసుయొక్క కోరికలు యీ శ్వేతపత్రమువల్ల సఫలముకాజాలవు పైజెప్పిన కోరికలన్నింటిని త్రోసిపుచ్చుటకే శ్వేతపత్రము పనికివచ్చును, అట్టి కోరికలను కాలక్రమేణ సఫలీకృత మొనర్చుటకు గూడ శ్వేతపత్రము సాధనభూతము కాదు, ఈ శ్వేతపత్రములోని వరప్రసాదములను గూడ దిగలాగుటకై ఇంగ్లాండులోని ప్రముఖులు ప్రయత్నించుచున్నారు ఇంగ్లాండులోని కాన్సర్వేటివ్ పక్షనాయకులగు చర్చిలు మొదలగువారు, [illegible] యీ శ్వేతపత్ర ప్రణాళిక వ్యర్థముగా కన్పించినది భారతీయులకు స్వయం నిర్ణయాధికారము ఉపశమ్మాత్రమైనను లీలగానైనను యీ శ్వేతపత్రములో నొసంగబడినట్లు అయినను కన్పించలేదు అట్టిశ్వేతపత్రము నిపుడు స్థూలభ్య పరీక్షచేయుట అనావశ్యకమని నాకు తోచుచున్నది కాని అపార ధనవ్యయప్రయాసఫలితముగా యీ శ్వేతపత్రము తయారుచేయబడియుండుటవల్లను, దానినే జాయింటుపార్లమెంటరీ కమిటీవారిప్పుడు పరిశీలించుచుండుటవల్లను ఆశ్వేతపత్ర ప్రణాళికనే మనకు సర్కారువారు చూపించి మన రాజకీయాభ్యుదయమునకు తోడ్పడుచున్నామని వాదించుచుండుటవల్లను ఒక్కమాటమాత్రము చెప్పెదను కాంగ్రెసువారు కోరెడి సంపూర్ణస్వాతంత్ర్యముమాట ఎట్లున్నను మితవాదులుకోరెడి అధినివేశప్రతిపత్తికూడ యీశ్వేతపత్రమువల్లలభింపజాలదు మాయమిక్కిలి యిప్పుడు అమలులోనున్న మాంటుఫర్డు సంస్కరణములకన్న అధోగతిలోనికిది మనలను యీడ్చుకొనిపోవును

శ్వేతపత్రములోని నూతనరాజ్యాంగాధికారములను నాలుగు ప్రధానాంశములవద్ద దృష్టియుంచుకొని పరిశీలించెదను, [౧] క్రొత్తగా ఏర్పడనున్న శాసనసభలు భారతజాతీయప్రతినిధివర్గములగునా? [౨] ప్రజాప్రతినిధులగు మంత్రులకు ఒప్పగింపబడు ప్రజాయత్తాధికారములు ఢిల్లీలోని కేంద్రశాసనసభయందుగాని, రాష్ట్రీయశాసనసభయందుగాని ఎంతవరకు నిజమైన అధికారములు? [౩] ఖజానా వ్యవహార విషయములలో మనకు ఒప్పబడు అధికారము లెట్టివి? నూతన రాజ్యాంగవిధానము లభించుటవల్ల భారతదేశము భరింపవలసిన క్రొత్తవ్యయభారము లెట్టివి? [౪] పురోభివృద్ధికిని భవిష్యదభ్యుదయమునకును అవకాశబీజములేవైన యీ ప్రణాళికలో కలవా?

ఇట్లు శ్వేతపత్రవిధానముయొక్క లోపాలోపములను పరీక్షించు మాత్రములను పేర్కొని పిమ్మట రాజేంద్రబాబుగారు ఆమాత్రములనువన్వయించి నాల్గువిధముల శ్వేతపత్రమునష్టకరమని తేల్చిరి తర్వాత కాంగ్రెసువారి సత్యాగ్రహవిరామమునకు కారణములను, మహాత్ముడు కాంగ్రెసునుండి సభ్యత్వమునువదులుకొనుటకు కారణములను వివరించిరి. తుదకు కాంగ్రెసువారు ముందుఅవలంబించిన కార్యకలాపమును చెప్పు రాజేంద్రబాబుగారు తమ యుపన్యాసము ముగించిరి ఈఉపన్యాసమందలి మిగిలినభాగములు సంపూర్ణముగా ప్రకటింపదగియున్నవి వాటిని యీసారిసంచికలో ప్రకటించెదము

ప్లేగు

భోలకపూరు, సుల్తానుబజారు. మొదలగుచోటులలో యీ వ్యాధి ఆరంభమైనది.

సికింద్రాబాదులో ప్లేగు

౨౧ అజాదువాడిచుట ౬ గురికి వ్యాధితగిలెను నలుగురు చచ్చిరి

మ ఘ॥ వ॥ నిజాంసంస్థానపు రైల్వే

నోటీసు

వికారాబాదు పర్లి (వైజ్నాథ్) శాఖపై చాకూరు, వద్వాల నాగనాథుల మధ్య ౧౯ ౬/౧౩—౧౪ మైలువద్దనుండు "లాతూరు రోడ్డు" స్టేషను ౧౯౩౪ నవంబరు ౧౨వ తేదినుండి ప్రయాణీకులు, వారి సామానులు, పార్శెళ్లు, కుక్కలు—వీటికిమాత్రము లోకల్ బుక్కింగుకై తెరవబడును.

[ఆజ్ఞచేత]

సికింద్రాబాదు (దక్కన్) తేది ౨౪ అక్టోబరు ౧౯౩౪

డి బి ప్రైవరు
చీఫ్ కమర్షియల్ మేనేజరు
మరియు
చీఫ్ ట్రాన్స్పోర్టేషన్ సూపరింటెండెంటు

డబ్బు లేనందువలన ఋణబాధను తగ్గించుట

౧

కొచ్చిను ప్రభుత్వమువారి ఉపాయము

ఇపుడు ధాన్యములధరలు పడిపోవుటచే రైతులనేక బాధలు పడుచున్నారు. ధాన్యముల ధరలు పడుటచే రైతుల చేతియందు డబ్బు లెక్కలేకపోవుచున్నమాట. అందువలన రైతులు వ్యవసాయాదికములకై యింతవరకు చేసియుండిన అప్పులు యిపుడు అతిభారమైనవి. పూర్వము చేసిన ౧౦౦ రూపాయల అప్పును తీర్చుటకు ద్రవ్యము యిపుడు రైతుయొక్క పంటనంతటిని అమ్మినను పుట్టుటలేదు. అప్పు తీర్పనప్పుడు బాకీదారుడు కోర్టులో డిక్రీ పొంది భూములను జప్తి చేసికొనును. ఉన్నభూమినంతటిని అమ్మినను రైతు అప్పు తీరదాయె. ఇట్లు రైతుకు నష్టము. బాకీదారునికి నికష్టము లేకపోలేదు. వారిదివరకు కోర్టుకెక్కకయే తమ బాకీని రాబట్టుకొనగలుగుచుండెను. ఇప్పుడు ముందుగా ఎంతో ఖర్చుభరించి కోర్టుద్వారా డిక్రీ పొందినను, తుదకు భూములవేలము ద్వారావచ్చునది మొదట అప్పిచ్చినదానిలో తృప్తిగల్గించునంతభాగమైనను గాదు.

ఇట్టిసందర్భములో కొచ్చినుసంస్థాన ప్రభుత్వమువారు రైతులయొక్కయు వారిబాకీదార్లయొక్కయు కష్టములను తగ్గించుటకు మార్గములను సూచించుటకై ,,ఋణకమ్షీ" కమిటీ యనుపేర నొక కమిటీని నియోగించిరి. కమిటీవారు విచారణసలిపి యిదివరకే వ్యవసాయదారులకు అప్పులిచ్చుటకై ప్రభుత్వమువారు ప్రత్యేకించియుండిన రూ ౫॥ లక్షలు చాలవనియు మరికొంత హెచ్చుచేయవలసినదనియు శిఫారసుచేసిరి. ఇప్పుడు ఆ కమిటీవారి శిఫారసునను సరించి ప్రభుత్వమువారు ఆజ్ఞలనుగావించినారు. ఆయాజ్ఞలలో క్రిందివిధానము గలదు.

ప్రభుత్వమువారు బాకీదారులకు రావలసిన దానిలో ఒకభాగము రొక్కము నగదు చెల్లించి తీర్పు చేయుటకు సిద్ధముగనున్నారు. ప్రస్తుతము యిట్టిదానికి రూ ౫ లక్షలు మాత్రమే వినియోగింపబడును. బాకీదారులకు రావలసిన మిగతభాగమునకు ప్రభుత్వమువారు బాండ్లను [అప్పు పత్రములను] యిచ్చెదరు. ప్రస్తుతము రూ ౧౫ లక్షలవరకు మాత్రమే యివి జారిచేయబడును. ప్రభుత్వమువారు యిట్లు అప్పు తీర్చుచున్నందుకు ఒక్కొక్క రైతునుండి అతని అప్పునకు తగినట్లు విలువగల భూమి రహను పెట్టుకొనబడును. ప్రభుత్వమువారు నగదు రూపమున నేమి బాండ్ల రూపమున నేమి బాకీదారునికిచ్చు విలువ రహను పెట్టబడిన భూమియొక్క ప్రస్తుతపు వెలలో నూటికి ౬౦ వంతును మించదు. సాధారణముగా ఈ మొత్తము రూ ౫౦౦ లకు మించదు.

బాండ్లు ౩౦ యేండ్లలో తీర్పబడును. వాటిని ఒకరిపేర నుండి మరియొకరిపేరకు మార్చవచ్చును. నూటికి ౫ వంతున ఈ బాండు మొత్తముపైవడ్డీని బాకీదారుల కిచ్చుటకు ప్రభుత్వమువారు పూచీకత్తునిచ్చెదరు. రైతు ప్రభుత్వమునకు ఈ మొత్తముల కొరకు మాటికి ౬ వంతున వడ్డీ గట్టవలెను. యీరెండువడ్డీల వారల వ్యత్యాసము అప్పిచ్చుటకై కావలసిన ఖర్చులకు, బత్తెములకు వినియోగింపబడును. వడ్డీని అసలును ప్రభుత్వమువారే రైతులనుండి ౩౦ సంవత్సర వాయిదాలుగా దీసుకొందురు. ఇట్లు చెల్లించిన దానిలో అసలు మాత్రము ఓకఫండు గాకూడబెట్టబడును. దీనినుండి బాండ్ల మొత్తములు తీర్పబడును. యీవాయిదాలను ప్రభుత్వమువారు భూమిశిస్తుతో సమానముగా వసూలుకొందురు.

నల్లరేగడభూమికి నీరుకట్టుట

హ. ఘ. వ. నిజాంప్రభుత్వపు వార్తాలయమునుండి మాకీక్రింది ప్రకటన చేరినది —

నల్లరేగడభూమికి నీరుకట్టుటయను సమస్య బహుకాలమునుంచి నిపుణులును, సర్కారు ఆఫీసర్లును దూరముగా ఆలోచించుచుండు సమస్య. హ. ఘ. వ నిజాంరాష్ట్రములోని నిజామాబాదు జిల్లాలో అటువంటిభూములనేకములు సేద్యముగాకయున్నవి.

ఈభూములలో తరిసేద్యము సాధ్యముకాదని తలచుచు రైతులు ఈభూములలో సేద్యముచేయుటకు భయపడుచున్నారు. నిజామాబాదు జిల్లాలోని బన్సువాడ తాలూకాలో ఇబ్రహీంపేటయను గ్రామములో హైదరాబాదు ప్రభుత్వ వ్యవసాయశాఖవారు ఈవిషయమున పరిష్కారమై ఒక పరిశోధనస్థలమును యేర్పాటుచేసినారు. ఇది యేర్పాటుచేయబడినచోటు నల్లరేగడిభూమి. ఈభూమి చాలకాలమువరకు సేద్యము చేయబడక గడ్డితో నిండబడియుండెను. భూమిని తర్వాత వ్యవసాయశాఖవారిచే దున్నించబడెను. ౧౯౩౩-౩౪ లో రబీలో పయిరు వేయబడెను. తాబీవరితోకలిపి నాలుగు విధముల పయిరులు వేయబడెను. అన్నిటిలోకి తాబీవరిమంచి పంటనిచ్చెను. ఇప్పుడు అబీవరి పూతలోనున్నది. పయిరు తృప్తికరమైన స్థితిలోనున్నది. ఫలితమున్న మంచిది తేలవచ్చునని యాశ. కోయంబుత్తూరు చెఱకు సెం ౨౧౩ ను నాటవేయబడెను. ఈజిల్లాలో సాధారణముగా రైతులు పయిరుచేయు యితరరకముల చెఱకుకు ఇది యేంతమాత్రము తీసిపోవునదికాదు. ఇంతవరకు ఈరెండుపయిర్లు చాలా ఆశాజనకముగనున్నవి. రైతులుగూడ పరిశోధనను ఆత్రముతో గమనించుచున్నారు. ఖండితముగా ఏకోయొకమాట చెప్పబోగా ఈపరిశోధనలో యింకను అనేకసంవత్సరములు జరుపవలసియున్నది. అయినను ఆశకు అవకాశమున్నది. చూడదలచువారు యిబ్రహీంపేటకుబోయి చూడవచ్చును.

కాలమాన నివేదిక

౧౫ ఆజూరు ౧౩౪౪ ఫసలీ

శీతోష్ణములు

అన్నిజిల్లాలలోను అక్కడక్కడ వర్షము తేలికగా కురిసెను. మొత్తముమీద ప్రతిజిల్లాకు సరాసరి ౦-౨౩ అంగుళములు కురిసెను. గుల్బర్గాలో అన్నిచోట్లకంటె యెక్కువ వర్షము అనగా ౦-౯౫ అంగుళములును ఉస్మానాబాదు జిల్లాలోని కల్లాములో అన్నిచోట్లకంటె తక్కువ వర్షము యనగా ౦-౦౫ అంగుళములును కురిసెను. రాష్ట్రము యిప్పుడిప్పుడు మబ్బులు కనబడుచు చల్లగానున్నది.

పైరు

ఖరీఫు గుల్బర్గా రాయచూరు జిల్లాలలో కొన్నిచోట్లవర్షము చాలక వాడిపోవుచున్నది. దానికోత కొలదిచోట్లలో జరుగుచున్నది. రబీకి విత్తులు వేయుచున్నారు. మెదకు, నల్గొండ జిల్లాలలో వర్షము చాలక పైరుమంచి బాగుండుటలేదు. నల్గొండలో కొలదిచోట్లలో పురుగులు పట్టినవి. నిజామాబాదులో కొన్నిచోట్ల పురుగులకు తగిలినది. వర్షము చాలనందున రాయచూరులో కొన్నిచోట్లలోతప్ప తక్కినచోట్లలో రబీపైరులను విత్తుచున్నారు. ఈపైరులు కొన్నిచోట్ల మొలకలెత్తుచున్నవిగాని రాయచూరులో అక్కడక్కడ పైరు యెండిపోవుచున్నవి.

నీరు, మేత

త్రాగుటకు నీరును, మేతయు చాలినంతగలదు. రాయచూరులో మాత్రము త్రాగుటకు నీరుచాలినంతలేదు. గుల్బర్గా రాయచూరులలో పశువుల మేత తక్కువ. ఎనిమిదిజిల్లాలలో పశువ్యాధిప్రబలియున్నది.

ధాన్యముల చిల్లరధరలు

గోధుమలు	హాలీరూ ౧ కి	౯,౦ శేర్లు
బియ్యము	,,	౯-౧౦ ,,
జొన్నలు	,,	౧౩-౧౦ ,,


ప్రజలకు తండ్రివంటి ప్రభువు

తిరువాంకూరు సంస్థానములో దేవర అనునతడు గొప్పగొప్ప నేరములను చేసినాడు. అతనికి ఉరిశిక్ష విధింపబడెను. అధికారులు అతనిని ఉరిదీయుటకుముందు ,,నీకేమైన కోరిక యున్నదా?" అనియడిగిరి. అతడు తాను ఒకనివద్దకొంత ద్రవ్యము అప్పుతెచ్చియుంటిననియు, యిప్పుడు తాను మరణించినతర్వాత అబాకీదారుడు తన భార్యలను బిడ్డలను యేమేమి బాధించునోయని తనభయమనియు, కాబట్టి మహారాజుగారు తన అప్పును తీర్పు వేసిన చాలుననియు అతడుకోరెను. ఈవిషయము మహారాజుగారికి తెలియజేయబడెను. మహారాజుగారి హృదయము కరగిపోయెను. ,,నేను యీసంస్థానప్రభువునగుటచే యిచటి ప్రజలందరికిని తండ్రిని. కాబట్టి నాప్రజలవిచారములను కష్టములను దీర్చుట నాపవిత్రవిధి. ఇతడెంత చెడినను నాప్రజలలోనొకడు. ఇతడిదివరకే తప్పుచేసి న్యాయస్థానముచే శిక్షింపబడియున్నాడు." అనిచెప్పి మహారాజుగారు ఉరిశిక్ష విధింపబడినవాని అప్పును తీర్పు చేయుటకు ఆజ్ఞనిచ్చుటయేగాక అతని భార్యబిడ్డలు కాలముగడుపుకొనుటకును తమసొంతఖజానానుండి కొంత ద్రవ్యమునుగూడ నిప్పించిరి. ఇంతేగాక మహారాజుగారు అబిడ్డల అభివృద్ధిని స్వయముగా బాధ్యతవహించి కాపాడుచున్నారు.

నిజాం రాష్ట్రమందు ధరలు

౧౩౪౩ ఫసలీ ఆబాన్ నెల మొదటి పక్షములో నిజాం రాష్ట్రమందు నగరములోను, వివిధ జిల్లాలలోను ధాన్యాదులధర లెట్లుండెనో క్రింది పట్టికవలన తెలియనగును. హాలీ రూపాయి ౧ కి ఎన్ని శేర్లు, చటాకులు ఉండెనో తెలుపబడినవి.

జిల్లాలు	మోటురకపు బియ్యము	మొదటిరకపు బియ్యము	రెండవరకపు బియ్యము	గోధుమలు	జొన్నలు	సజ్జలు	రాగులు	మొక్కజొన్నలు	శెనగలు	ఉప్పు
హైదరాబాదు నగరము	9-8	......	...	9-0	12-0	12-0	..	...	9-0	9-0
వరంగల్లు	9-7	19-9	21-7	7-2	16-11	17-3	...	19-0	9-10	8-12
కరీంనగరు	10-4	19-13	20-6	8-13	13-8	......	...	13-0	10-11	8-14
ఆదిలాబాదు	8-5	16-7	18-2	7-12	18-10	......	..	14-10	12-5	8-4
మెదకు	9-12	16-5	21-0	9-3	11-8	......	16-0	10-0	10-7	8-11
నిజామాబాదు	10-4	17-8	18-12	9-9	12-3	...	...	13-0	11-2	8-12
మహబూబునగరు	9-0	21-5	23-11	6-8	14-15	14-6	21-7	...	8-8	7-10
నల్గొండ	10-1	22-0	24-8	6-14	17-5	17-7	..	18-8	11-8	9-8
ఔరంగాబాదు	7-8	......	...	10-4	15-7	12-14	4-0	16-0	12-0	9-3
బీడు	6-13	......	18-0	9-2	16-6	13-2	...	...	11-13	8-4
నాందేడు	7-15	18-11	17-6	8-13	11-2	11-6	..	...	10-8	8-15
పర్భణి	7-14	......	16-12	9-10	14-7	10-5	...	...	12-6	9-4
గుల్బర్గా	7-1	20-0	15-0	7-10	12-6	12-14	16-0	...	6-9	8-7
ఉస్మానాబాదు	7-11	......	...	9-7	14-5	12-0	...	...	12-0	8-14
రాయచూరు	6-0	18-0	14-12	7-7	18-7	12-14	...	...	7-0	7-11
బీదరు	8-8	12-0	13-15	10-2	12-2	18-0	...	...	11-0	8-7



వివిధజాతీయుల వివాహము

తిరువాన్కూరులో శాసనము

వివిధజాతీయుల వివాహమును శాసనసమ్మతము గావించుటకై చిత్తుచట్టము నొకదానిని తిరువాన్కూరు శాసనసభయగు శ్రీమూలం అసెంబ్లీయొక్క యీసారి సమావేశములో ప్రవేశపెట్టదలచియున్నారు.

యీ బిల్లును ప్రవేశపెట్టుటకు ఉద్దేశ్యము వివరింపబడినది. తిరువాన్కూరు సంస్థానములో ఒకజాతీయుడు మరియొకజాతీయ స్త్రీతో వివాహమాడుట శాసనబద్ధము కాకున్నది. ఇండియాలో ౧౮౭౨లోనే విశేషవివాహశాసనము నొకశాసనము చేసియుండెను. ఆశాసనము క్రీస్తు మతమును గాని హిందూమతమును గాని, హిబ్రూమతమును గాని, పార్సీమతమును గాని, మహమ్మదీయమతమును గాని అవలంబించని వారికి మాత్రమే వ్యాపించునట్లు చేయబడెను. ౧౯౨౩లో ఆశాసనము హిందు, సిక్కు, బౌద్ధ, జైనమతముల నవలంబించువారికి వ్యాపించునట్లు సవరణచేయబడెను. బ్రిటిషిండియాలో యీశాసనమును చేయుటకెట్టి కారణములు గలవో అవి తిరువాన్కూరునందును గలవు. యీసంస్థానములో విద్య అధికముగా వ్యాపించినది. అన్ని తెగలవారును విద్యనేర్చినారు. విదేశసంచారము అధికమగుచున్నది. వివిధజాతుల వారికిని విజాతీయులతో వివాహములు జరుగుచున్నవి. ఇట్టి వివాహములను అనుమతించని యెడల ... న్యాయవర్తి ... సంరక్షణను పొందజాలకపోవును. కాబట్టి యిట్టి వివాహములను శాసనసమ్మతములజేయు శాసన మొకటి అవసరమని అనేక సంఘములు కోరినవి. వివాహమాడువారు వేరువేరుజాతులకు సంబంధించియున్నపుడు వారసత్వములో చిక్కులు గలుగును. కావున యెవరి వారసత్వమునకు సంబంధించిన శాసన మొకటి అత్యవసరము. ఈవిధముగ ఇప్పుడు ప్రవేశపెట్టదలచియుండు చిత్తుశాసనములో రెండుభాగములు ఏర్పరచబడినవి. ఒకటి వివాహమునకును రెండవది వారసత్వమునకును సంబంధించినది.

యీచిత్తుచట్టము సామాన్యముగా బ్రిటిషిండియాలో స్పెషల్ వివాహశాసనమును సరించియే చేయబడినది. అయితే యీమధ్య ౧౯౦ ... లో కనుబడిన దోషములు ... సవరించబడినవి. ప్రస్తుత చిత్తుశాసనములో వివాహార్హవయస్సు స్త్రీకి ౧౪ సంవత్సరములుగను పురుషునకు ౧౮ సంవత్సరములుగను నిర్ణయించబడినది. ౧౮ సంవత్సరములలోబడిన వారి వివాహములు అయినచో పోషకుల అనుమతి అవసరమని ఒకదఫా విధించుచున్నది. బిల్లులో ఇట్టి వివాహములు ... మాసు ... ఒక భార్య ... భర్త ... బ్రతికియున్న యెడల ... నిషేధింపబడినది. కోడుకుల ... శిక్షను ... విధింపబడెను.

దసరాలో జంతుబలి నిషేధము

ప్రతాపగడ్ సంస్థానపు రాజుగారు యీసారి దసరా రోజున దేవాలయమున పశువధలను నిలిపివేయవలెనని ఆజ్ఞాపించిరి. ఆరాజ్యభిషేకము ... శ్వేతాంబర్ జైన్.

వ్యభిచారవృత్తి నివారణ శాసనము

మైసూరు శాసనసభలో అధికసంఖ్యాకులు అక్టోబరు ౧౮వ తేదివాడు ఏకగ్రీవముగా వ్యభిచార నివారణమునుగూర్చిన చిత్తుశాసనమును ఈనాటి సమావేశములో ఆలోచించుటకు అంగీకరించిరి. ఈచిత్తుచట్టమును ప్రతిపాదించిన అనధికారసభ్యుడు వల్లప్పచట్టముయొక్క మూలసూత్రములనుగూర్చి వివరించినాడు. మైసూరులో వ్యభిచారవృత్తి అంతఅధికముగా లేకున్నను దానిని యికమీద రాకుండ నివారణచేయు చట్టమొకటి మంచిదనియు, కారణమేమనగా ఒకసారి వృత్తి అధికమైనచో దానిని మరల తగ్గించుట అతికష్టసాధ్యమనియు అయన చెప్పుచున్నాడు. శాసనము విధించు ముఖ్యచర్యలు రెండు. వ్యభిచారగృహములనుండి బాలికలను తెచ్చి వారికి విద్యనేర్పించుటకును, జీవనోపాయము నేర్పించుటకును ... సాక్షిం ... తెరిచినది దేవదాసీ స్త్రీలు వివాహము చేసికొనుటకు ప్రోత్సాహమిచ్చు పారితోషికములను సంస్కరించుట

మైసూరు పట్టు పరిశ్రమాభివృద్ధి సంఘము

చౌకయైన విదేశీయ పట్టువస్త్రముల అమ్మకము చేతను వాణిజ్యమాంద్యము చేతను మైసూరునందలి పట్టుపరిశ్రమ క్షీణించిపోవుచున్నది. పట్టుపరిశ్రమాభివృద్ధికై కావలసినవిషయములను చక్కగా గమనించవలయునని ౧౯౩౦ సం॥ నవంబరు నెల ... తేది చెన్నపట్టణమునందు జరిగిన మైసూరు రాష్ట్రీయపట్టు పరిశ్రమసమావేశమున ఆమోదింపబడిన తీర్మానము మైసూరుప్రభుత్వము వారిని పట్టుపరిశ్రమాభివృద్ధికై తగువిషయములను నిర్ణయింప నొకయుద్యోగస్థుల సభ నేర్పరుప వలసినదిగా కోరినది. పట్టుపరిశ్రమవలన దేశమునకుగలుగు ప్రయోజనము ననుసరించియు, దాని ప్రస్తుత క్షీణదశను గాంచియు ప్రభుత్వమువారొక సభను నిర్మింపవలయుననితలచిరి. తదనుసరణముగ ఇపుడొక సంఘము నియమింపబడినది. మైసూరు దీవిక ... అధ్యక్షుడు. పారిశ్రామిక, వాణిజ్యశాఖా సంఘసభ్యుడు.

అల్వారులో మియోల ఆందోళనఫలము

అల్వారుసంస్థానములో రెండేండ్లక్రింద మియోలు గొప్ప గలభా చేసియుండిరి. యీ గలభా తుదకు అల్వారుమహారాజుగారి పదవి విరమణలో పర్యవసించినది తెలిసినసంగతియేకదా. ఇపుడు వారిఆందోళనఫలమును గను ... అల్వారుసంస్థానప్రభుత్వమువారు మియోలు సంస్థానసేనలలో చేరదగినవారని యిపుడు నిశ్చయించినారట. వారికొరకు ప్రత్యేకముగా రెండు పటాలములు రిజర్వు చేయబడినవి.

పంతులు, విశేషములు

అడిగినప్రశ్నల కన్నింటికి జవాబిచ్చు స్త్రీ

గ్లాడిస్ పిర్స్‌ అనుపేరుగల ఒక సినిమానటి ఆమెను ఏమి ప్రశ్న అడిగినను, జవాబు వెంటనే రాకపోయినను మరికొంత సేపటికైనను ఆమె చెప్పును గాని తనకు తెలియదని చెప్పనే చెప్పదట! ఆమెను అడిగినప్రశ్నలు ఒక్కవిషయమునకు సంబంధించినవి కావు. కొన్ని శాస్త్రములకు సంబంధించినవి, కొన్ని భూగోళశాస్త్రమునకు సంబంధించినవి, మరికొన్ని వివిధదేశముల ఆచారములనుగూర్చినవి — ఇట్లు నానావిధములైనవి. ... అన్నిటికి ... "గ్లాడిస్ పిర్స్ ... " అనువారట! ఇట్టి యేవిషయమునుగూర్చి ప్రశ్న అంటే ఆ ప్రశ్నకు జవాబుచెప్పుట అసాధారణ ప్రజ్ఞకదా!

పటమునకు ప్రాణమువచ్చుట

గత యూరోపా మహాసంగ్రామములో జరిగిన ఒకవృత్తాంతము యిపుడు ఒక యింగ్లీషుపుస్తకములో ప్రకటింపబడినది. ఒక పల్లెయొక్క సమీపములలో యుద్ధము జరిగినతర్వాత ఒక సర్జను జనరలు కాలుపోగొట్టుకొని, బాధపడుచుండెను. ఆయనను తీసికొనివచ్చుటకు సైనికులు కొందరు తనవలెనే బాధపడుచుండిరి. వారిని రక్షించలేనని ఈ సర్జను జనరలు ... అయనపారిపోవలెనని నిశ్చయించి, ఆగ్రామములో సైనికుల దెబ్బలను తప్పించుకొని కొంచెము మంచిస్థితిలోనుండి ఒక క్రైస్తవ దేవాలయములోనికి, తీసికొనిపోయెను. బాధపడుచుండుటను వారనెట్లు తీసికొనిపోయెనో తనకే తెలియదట. అక్కడ ... యేసు ... చిత్రపటము ... సైనికులు ... యుద్ధము ... దేవుడా" అని ... స్పృహతప్పి పడియుండిరి. సర్జనుజనరలు ఆనాటిబాధను చూడలేకపోయెను. ఆక్రైస్తవగుడిలో యుంచిన ఏసుక్రీస్తు పటము ... "ఏసా, పాపిష్టికైన నాకు ... " ... ... దేవుని పటమునుండి క్రీస్తు ... తనవంక ... ... క్రీస్తుపటమునకు ప్రాణమువచ్చినది నిజమేయని విశ్వసించినాడు.

శ్రీపు ఆసలు అసర్జను ఎవరో తెలియదు. దేవుడున్నాడనే విశ్వాసముకూడలేదు. అటువంటివాడు ప్రార్థనచేయుటయు ఆ ప్రార్థన ఆలకింపబడినట్లు కనబడుటయు అసర్జనుచూచినది నిజమని తలచుటకు ప్రమాణములని, అసర్జనుయొక్క మిత్రుడు తలచి ఈకథనంతయు మొదటచెప్పబడిన గ్రంథకర్తకు వ్రాసిపంపెను.

పాముకాటు పోగొట్టుటకు పామువిషము

ఇప్పుడు బ్రిటిషుదేశములో డాక్టర్లు పామువిషమును ఇంజక్షను చేసి పాముకాటును పోగొట్టుచున్నారు. విషమును ఒకరకము ప్రకారము ... తోటకు ... ఇంజక్షనులతో కొన్ని దీర్ఘకాలపు అంతర్గతములైన అంటువ్యాధులనుకూడ పోగొట్టుచున్నారు. ఫ్రెంచిదేశములో ... అను డాక్టరు ... పాము విషముతోను ఇంజక్షను చేసి రోగములను పోగొట్టు విషము పరిశోధనవల్ల ... ఫలితములను బ్రిటిషు వైద్యసంఘమునకు వ్రాసిపంపెను.

కొందరు గొప్పగ్రంథములు వ్రాయువిధములు

ఒక యింగ్లీషు పత్రికలో వేట్సు ప్రసిద్ధుడగు ఆంగ్లేయ కవులు కొందరు తమగ్రంథముల నెట్లు వ్రాసినది ... కిప్లింగు ... తాను వ్రాసిన ... లేని ... గ్రంథములు వారి ప్రయాణములలో అప్పుడప్పుడు వ్రాసినవి ... ఒకసారి ... ఎచ్. జి. వెల్సు ... పెద్దపెద్ద పత్రములపై ... అందము ... వ్రాయువారట. ... మేజము ... పుస్తకము ... వ్రాయుటకును ... ఆలోచించదలచిన గ్రంథమును ... పూర్తిగా ... ... తృప్తికరముగాదట. ... ... ఏదిగాని ... ... వ్రాయుట ... ... వ్రాయలేకపోయెడివాడట.

పొగగొట్టములేని యింజన్లు

... పొగపోవుటకు గొట్టములులేని యింజన్లు ... ... పొగగొట్టములు యింజన్లలో ... ... బండి ... పొగ ... యంత్రము ... పొగ ... దృష్టి ... యింజనులు ... గొట్టములు లేనందువలన, అవి వంతెనల క్రిందుగుండా పోవుటకు వీలగుచున్నది.

బ్రతికిన చేప కడుపులో కపోయి చంపుట

రంగూనులో బర్మాదేశీయుడగు బాలుడొకడు ఒక చేపనుపట్టి దానిని నోటితో ... పట్టుకొనగా అది తప్పించుకొని ఆతని కడుపులోనికిపోయెను. తర్వాత వైద్యులెంత ప్రయత్నించినను ... బాలుడు మృతిచెందెను.

క్రికెటు పోటీలు

మొహనుద్దౌలా క్రికెటుపోటీ ఆటలు నెల ... అక్టోబరునుండి ఆరంభమగును.

ఇంజనీరింగు కాలేజీ

ఇచ్చట ప్రవేశపరీక్ష జరిగినదని రెండు వాలాములు ౧౬-౧౦-౩౦ తేదీలలో ... నగరులో దాఖలు చేయబడినవి.

ప్లేగు వ్యాప్తి

౧౫ తేదీ ... చెప్పలబజారులో ౧౦ రోగగ్రస్తులైనారు. ధూల్‌పేటలోకూడ వ్యాధిఆరంభమైనది.

గోలకొండపత్రికా కార్యాలయమున వెలకుదొరుకు గ్రంథములు

హిందువుల పండుగలు	1-8-0
ఉచ్చల విషాదనాటకము	0-12-0
కృష్ణాస్వామి సంవాదము	0-6-0
సంఘోద్ధరణ	0-6-0
కర్నూలురాజ వంశావళి	-2-0
కృష్ణాలహరి	0-1-0
సుధాలహరి	0-2-0
[illegible]	0-1-0
[illegible] (హరికథ)	0-1-6
రఘువాక్య	0-1-0
[illegible]	0-1-0
సంచయుల చరిత్ర	0-3-0
హాలీకల్దారు జంత్రీ	0-2-0
కొన్ని కుటుంబాలియ్యతులు 100 కి	2-[illegible]-0
ప్రామిసరీనోట్లు ,,	[illegible]-0-0

వలయువారు:—

గోలకొండపత్రికాలయము త్రూపుబజారు

హైదరాబాదు (దక్కన్).

REG. No. N. 45 Reg. No. M. 218

(STAMP)

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy

మ. ఘ. వ. నిజాం సంస్థానము రైల్వే

ప్రకటన

వికారాబాద్ — పర్లి — వైజ్నాథ్ శాఖలో బండ్ల రాకపోకల కాలములో మార్పు.

౧౯౩౮ నవంబరు ౧ వ తారీఖునుండి, వికారాబాదుకును పర్లి—వైజ్నాథ్‌కును మధ్య నెం ౯ ఎగువబండియొక్కయు నెం ౧౦ దిగువబండియొక్కయు రాకపోకల కాలములు ఈ క్రింది విధముగ మార్చబడును.

		9 ప్యాసెంజరు			10 మిక్స్డు
		గం—ని.			గం—ని.
వికారాబాదు	రా	8—59	పర్లి—వైజ్నాథ్	పో	7—10
	పో	9—09	చాకూరు	పో	1[illegible]—30
మహమ్మదాబాదు	రా	12—05	ఉద్గీరు	రా	11—41
		మిక్స్డు		పో	11—53
బీదరు	పో	12—28	భాల్కి	రా	13—28
భాల్కి	రా	13—44		పో	13—48
	పో	14—04	మహమ్మదాబాదు	రా	15—15
ఉద్గీరు	రా	15—45	బీదరు	పో	15—31
	పో	15—58	వికారాబాదు	"	19—05
చాకూరు	పో	16—58		పో	19—36
పర్లి—వైజ్నాథ్	రా	20—05			

సికింద్రాబాదు, నాంపల్లి, వికారాబాదు స్టేషనులమధ్య ఈ బండ్ల రాకపోకల కాలములు మారవు.

మధ్యకాలములకు ౧౯౩౮ నవంబర్‌నుండి పాకెట్టు టైంటేబిలుపుస్తకమును, స్టేషనులలో పెద్ద టైము టైంటేబిలులను చూడుడు.

[ఆజ్ఞచేత]

సికింద్రాబాదు—దక్కన్,
౨౪ అక్టోబరు ౧౯౩౮

డి. బి. క్రెవరు,
చీఫ్ కమర్షియల్ మేనేజరు
మరియు
చీఫ్ ట్రాన్స్‌పోర్టేషన్ సూపరింటెండెంటు.

కాంగ్రేసు చర్చలు

అక్టోబరు ౨౭ వ తేది

అక్టోబరు ౨౬వతేదివాడు సాయంకాలము కాంగ్రేసు మహాసభవారు ౭గం ౧౫ని లకు సమావేశమైరి త్రిపురిపాఠ్ర సంపూర్తి చేసినతర్వాత పార్లమెంటరీబోర్డుకు మహాసభవారి సమ్మతినిగోరు డాక్టరుఅన్సారిగారితీర్మానమున్ను, దానిసవరణలును చర్చకుగైకొనబడెను. నరేంద్రదేవుగారు శాసనసభా ప్రవేశమువల్ల ప్రయోజనము లేదనుపట్టియు, సోషలిస్టులకు సంబంధించినతీర్మానములను తీసివేయునట్టియు సవరణముప్రతిపాదించిరి. కమలాదేవిఛటోపాధ్యాయగారు ఈసవరణను బలపరచిరి జే.సి.గుప్తగారు సాంఘికసమస్య విషయములో కాంగ్రేసుఅధ్యక్షులు అంతరాత్మచెప్పినట్లు వోట్లిచ్చుటకు,స్వాతంత్ర్యముకోరుసవరణను ప్రతిపాదించిరి:

విషయనిర్ణయ సభవారు ఈరోజు మరల సమావేశమైనపుడు మహాత్ముడు కాంగ్రెసు నిబంధనలలో మార్పుసూచించు తీర్మానముపై కతసభలో గావించుచుండిన ఉపన్యాసమును ముగించెను ఈక్రొత్తనిబంధనలపై రాష్ట్రీయ శాసనసభల యొక్క అభిప్రాయములను కనుగొని విచారించినతర్వాత ఈసారి అఖిలిండియా కాంగ్రెసుకమిటీ సమావేశములో వాటిని ఆమోదించుటకు అధికారమీయవచ్చునని పలువురు వాదించిరి. ఇందుముఖ్యముగా టంగుటూరి ప్రకాశం పంతులువారిని పెద్దపట్టు పర్కింగు కమిటీవారు ఆలోచనకైనను అవకాశము లేకుండా సవరణలను ఆమోదింపజేయుచున్నారు. అని వారాక్షేపించిరి రాజగోపాలాచారి పట్టాభిసీతారామయ్యగార్లు ఆక్షేపకుల కందరికి సమాధానముచెప్పినతర్వాత సవరణలన్ని సభవారిచే నిరాకరింపబడి గాంధిమహాత్ముని అసలుతీర్మానములోని మూలసూత్రము ఆమోదింపబడెను, కాని విశేషములనుగూర్చి గాంధిగారును మరికొందరును కలసిన ఒక ఉపసంఘమువారు విచారించి ౨౮ వ తేది ఉదయము౯ గంటలలోగా కమిటీవారి అభిప్రాయమును విషయనిర్ణయసభలో నివేదించుటకు ఏర్పాటుచేయుబడెను. ఈ ఉపసంఘము వారు మధ్యాహ్నము రెండుగంటలప్పుడు మహాత్మునిబసలోకూడి ఆలోచించి కొన్నిమార్పులు చేసిరట.

"ఇండియాలో మలేరియావలన లక్షలకొలది జనులు మరణించుచున్నారు"—

౨౯ జులై ౧౯౩౮ నాటి
"ఫ్రీప్రెస్సు జర్నలు పత్రిక"

ప్రసిద్ధ నాయకులును, డాక్టర్లును ఏమి చెప్పుచున్నారో చూడుడు:—

బీహారు సెంట్రల్ రిలీఫు కమిటీ
(వైద్యశాఖ)
మొతిహారి
తారీఖు ౧౭ సెప్టంబరు ౧౯౩౪
మెసర్సు. ఏ అమీన్ అండుకో,
౧౧౪, ఫ్రీరురోడ్డు, కార్నాకు బందరు,
బొంబాయి నెం. ౩.

అయ్యా,
బీహారు సెంట్రల్ రిలీఫ్ కమిటీయొక్క వైద్యశాఖకు తమరుకొన్న అభినందిత అంటిమలేరియా గుళికల స్టాకును పంపినారు.

వీటిని నేను ఉచితముగా నా సహాయకులకు పంచిపెట్టుటయే గాక, మలేరియా చికిత్సలకై స్వయముగా కూడ ఉపయోగించి చూచినాను.

ఈగుళికలు అనేకులవిషయమున, తీక్ష్ణమైన రకపు జ్వరములోను, అంతర్గతజ్వరములోను మూడురోజులలోనే జ్వరవృద్ధిని నిలిపివేసినవని మీకు నేను సంతోషముతో తెలుపుచున్నాను. దీర్ఘకాలమునుండి శోధించుచున్న మలేరియా జ్వరములుకూడ ఈమందుకు లొంగినవి.

ఈగుళికలు నాకు సంపూర్ణతృప్తి కలిగించినవి.

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వముగారి యూనాని వైద్యశాల (హరిబౌవులి) శాఖనుండి వచ్చినపనము తర్జుమా.
నెం. ౧౮౯ ౧. తేది ౩ ఫర్వర్ది ౧౩౪౩ ఫ.
యూనాని దవాఖానా శాఖయొక్క ముద్ర

ఇందువల్ల సర్టిఫికేటు యిచ్చుటయేమనగా, ఏ అమీను అండు కంపెనీవారి అంటిమలేరియా గుళికలు రోగులకు, మలబద్ధకవిషయమై జాగ్రతవహించిన తర్వాత వాడబడినవి. ఈగుళికలు చాలామంచివిగా కనబడినవి. అంతే.

దస్తఖతు/— మహమదు ఫక్రుద్దీనఖాను
ఇన్స్పెక్టరు షఫాఖానా యూనాని, హరిబౌవులి
మ. ఘ. వ నిజాం ప్రభుత్వము

౪ ఫర్వర్ది ౧౩౪౩ ఫసలీ
హైదరాబాదు (దక్కన్)

నేను అంటిమలేరియా మాత్రలను నా సేవకులలో ఒకరిచేతను, నాబంధువులలో ఒకరిచేతను ఉపయోగించుమట్లు చేసితిని.

ఇద్దరికిని మేలుఅయినది. ఈమాత్రలు మలేరియాజ్వరములో తప్పక మంచిగుణమునిచ్చును. ఆమందులో సింకోనా కలిసియున్నది. అమందులో దానిగుణములుచాలవరకు శుద్ధిచేయబడినవి. కాబట్టి భయము లేదు.

దస్తఖతు/—మహమ్మద్ బాకార్
మొహతెమీం, యూనాని డిస్పెన్సరీ

ముజఫర్పూరు
౧౧—౭—౧౯౩౪.

ఏ. అమీను కంపెనీవారికి
౧౪౪, ఫ్రీరురోడ్డు,
బొంబాయి.

బీహారు సెంట్రలు రిలీఫుకమిటీయొక్క వైద్యశాఖకు మీరుపంపిన అంటిమలేరియా గుళికలవలన మంచిగుణము కనిపించినది. కొన్ని విషయములలో ఈగోలీలు క్వైనాకంటె మంచివని అనేక జిల్లాలనుండి చాలమంది తెలిపినారు. మా ప్రాంతములలో ఈగుళికలను విశేషముగా అడుగుచున్నారు గాన, దయయుంచి మరికొన్నింటిని పంపగలరు.

తమ..............................

వైద్యసహాయ, ఆరోగ్య రక్షణశాఖ
బీహారు సెంట్రలు రిలీఫు కమిటీ

కట్టెల్మండి, హైదరాబాదు (దక్కన్)
౧౭ అక్టోబరు ౧౯౩౪.

మెసర్సు అమీన్ కంపెని
౧౧౪ ఫ్రీరురోడ్డు, కార్నాకు బందరు,
బొంబాయి.

ఆయ్యా,
మీ హైదరాబాదుఏజంటు బీదలకు పంచిపెట్టుటకై నాకు మీఅంటిమలేరియా గుళికలసీసాలను అనేకములను ఇచ్చినాడు. మలేరియాచే బాధపడుచుండువారు దానిని ఉపయోగించి జాబుచి మంచిఉపయోగము కలదని చెప్పినారు. దీర్ఘకాలమునుండిబాధించు మొండిమలేరియాకుగూడ నేను వాటిని ఉపయోగించిచూచినాను. వాటిఫలితము అద్భుతముగనున్నది.

అది అద్భుతమైన భారతీయౌషధమనియు, అన్నివిధముల క్వైనాకంటె శ్రేష్ఠతరమైనదనియు, నేను చెప్పగలను. సాధారణ జ్వరములలోగూడ అవి మంచిఫలము నిచ్చును. ఇటువంటి నిరుపద్రవకరమైన మంచిమందులు కావలెనని జనులుకోరుచుండిరి. ఇప్పుడు మీమందును కనిపెట్టినవారిని నే నభినందించుచున్నాను. ఇక్కడిజనులు ఈమందును అధికముగా కొనుచున్నారు.

దస్తఖతు/. సిరాజుల్ హసన్ తిర్మిజి హైకోర్టు వకీలు
హైదరాబాదు కాంగ్రెసుకమిటీ ఉపాధ్యక్షుడు.

ఢరలు
౧ అమీనుగారి అంటిగనోర్హియాస్పెసిఫిక్ సీసా ౧కి హాలీ రూ. ౨—౦—౦
౨. అమీనుగారి అంటిమలేరియా బిళ్లలు సీసా ౧కి హాలీ రూ. ౧—౪—౦
౩. అమీనుగారి అంటిపయోరియా డెంటల్ క్రీము ట్యూబు ౧కి హాలీ రూ. ౦—౧౨—౦

వ్యాధిపరిచర్య, తర్జుమాలశాఖ, ఉస్మానియావిశ్వవిద్యాలయము.
మ. ఘ. వ నిజాం రాష్ట్రము, హైదరాబాదు— (దక్కన్)
కి॥..॥, మొహెంరాండము. ౪. ఫర్వర్ది ౧౩౪౩ ఫ

నేను "అంటిమలేరియా" మాత్రలను స్వయముగా నుపయోగించినాను. నాయింటిలో మరికొందరిచేతను ఉపయోగింపజేసినాను. ప్రత్యక్షము గా దాని ఉపయోగములనుపరీక్షించిన తర్వాత నేను ఈ మాత్రలు మలేరియా నివారణలో క్వైనాకంటెఎక్కువపనిచేయునవనిక నొంటిని వాటిలాభములలో అన్నిటికంటె గొప్పది ఏమనగా, క్వైనావలె అది నోరెండునట్లుచేయదు. తలతిరుగుడు, చెవులలోగడియలు మొదలగు రక్షణములను కలుగించదు. దస్తఖతు— ఏ. హసన

అబు హైమన్యాలు, మౌంటుఅబు
రాజపుటానా, ౩౧—౭—౩౪

అయ్యా,
మీ అంటి మలేరియా గుళికలు అద్భుతములు.
మీ విశ్వాసపాత్రుడగు
దస్తఖతు/— (మిసర్సు) జె. ఎచ్ హప్పింగు

హాలీక్లినిక్సు, ౨౩—౭—౩౪

ఏ అమీన్ అండుకోవారికి,
బొంబాయి.

ఆయ్యా,
నేను ముజఫర్పూరులో బీహారు సెంట్రలు రిలీఫు కమిటీపక్షమున వైద్యాధికారిగా పనిచేయుచుండినపుడు నేను మీఅంటి మలేరియాగుళికల నుపయోగించిచూచితిని. వాటివలన మంచిగుణము కనపడెను.

మలేరియావలన బాధపడుచున్నవా డెవడు నాకు కనపడినను నేనతనికి ఈమందు నుపయోగించుటకు గట్టిగా సిఫారసుచేయగలను.

తమ,
దస్తఖతు/
యం. వి. బి. యస్.

అప్పుడప్పుడు వచ్చు జ్వరమును ఆపుటకు

స్త్రీలకు, పురుషులను, శిశువులకును అది

నిజముగా ఒక వరప్రసాదము

అని మేము చెప్పుచున్నాము.

ఏలనన గా

పనిచేయుటలో అమీనుగారి అంటిమలేరియా గుళికలు క్వైనాకంటెగూడ తప్పక గుణమిచ్చును. జ్వరమును తగ్గించుటలో ముఖ్యముగా అన్నివిధముల మలేరియా జ్వరమును పోగొట్టుటలో అవిచాల తృప్తికరముగ పనిచేసినవి.

ఈ స్పెసిఫికుమందులో గులాంచా, చిరెటా, నీమ్, ఛాక్రిర్, కొర్డామెమిసెమినా, సింకోనారబ్, కార్ట్—మొదలగు నిరుపద్రవకరములైన ఓషధులు చేరియుండుటచే స్త్రీ, పురుషులును, శిశువులును దానిని నిర్భయముగా ఉపయోగించవచ్చును. యిచ్చుటవలన చెఱుపుగలుగునను భయముగల సందర్భములలో దానిని తప్పక ఉపయోగించవచ్చును.

ఈగుళికలలో అర్సెనిక్, స్ట్రిచ్నిను, అఫీనైటు మొదలైనవేవియు చేరలేదు. వెల ౧౦౦ గోలీల సీసాఒకటింటికి హాలీ రూ.౧-౪-౦లు (ప్యాకింగు ఛార్జీలు, టపాఛార్జీలు వేరే)

మీఆర్డరు రాగానే, ఒకబుడ్డినికూడ మీయింటికి పంపగలము.

ఒకడజను అంతకంటె పైబడిన సంఖ్యగల సీసాలకు ఆర్డరిచ్చుచో ప్యాకింగు, టపా ఛార్జీలు మేమేభరింతుము.



నోటు:— డాక్టర్లకు, మిల్లులకు, ఫ్యాక్టరీలకు, ఆసుపత్రులకు, ధర్మసంస్థలకు కోరినచో ఉచితముగా నమూనాలు పంపబడును.

సంకోచము వలదు. అమీనుగారి అంటి మలేరియా గుళికలకై

అమీను అండుకో.; ఆమోఘ ఔషధములను తయారు చేయువారు అమ్మువారు

టెలిగ్రాం "అమీనోక్"
కెమిస్ట్రీటు, బొంబాయి.

౧౧౪ ఫ్రీరురోడ్డు, కార్నాకు బందరు, బొంబాయి ౩.
టెలిఫోను నెం.) ౨౪౧౨౨

వారికి వ్రాయుడు

...ower Press, Hyderabad Editor ... అహమ్మద్, హైదరాబాదు, (దక్కన్)